తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 04 ఏప్రిల్ 2025 | పేజీలు-15

## సంపన్నుల బియ్యం పేదలకు పంపిణీ






# అదిలాబాద్‌లో కొత్త విమానశ్రయం

**అదిలాబాద్**

తెలంగాణలో మరో కొత్త విమానాశ్రయం రాబోతోంది. ఆదిలాబాద్ జిల్లాలో కొత్త ఎయిర్ పోర్ట్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. దీనిలో భాగంగానే ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని పౌర కార్యకలాపాల కోసం అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు రక్షణ మంత్రిత్వ శాఖ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఈ అభ్యర్థనను పరిశీలించిన తర్వాత.. భారత వైమానిక దళం పౌర విమాన కార్యకలాపాలను అనుమతించడానికి అంగీకరించింది. అంతే కాకుండా.. ఆ ప్రదేశంలో శిక్షణా సంస్థను ఏర్పాటు చేయడానికి భవిష్యత్తు ప్రణాళికలను కూడా పరిశీలిస్తోంది.తెలంగాణ ప్రభుత్వ రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి రాసిన అధికారిక లేఖలో.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాతో కలిసి ఈ ఎయిర్‌ఫీల్డ్‌ను జాయింట్-యూజర్ విమానాశ్రయంగా అభివృద్ధి చేయాలని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సూచించింది. దీని వలన ంంఎ సివిల్ టెర్మినల్, ఎయిర్‌క్రాఫ్ట్ పార్కింగ్, సహాయక మౌలిక సదుపాయాల కోసం పక్కనే ఉన్న భూమిని సేకరించాల్సి ఉంటుంది. నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేయడానికి - మిగతా2లో

## కార్పొరేటర్ సుజాత నాయక్‌కు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంటే దొంగ చాటున కొబ్బరికాయలు కొట్టడం సిగ్గుచేటు**

**మధుయాష్కీ గౌడ్**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

వనస్థలిపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగినటువంటి పాత్రికేయ మిత్రుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ ఇన్చార్జ్ మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ కార్పొరేటర్ సుజాత నాయక్ పై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సహించరానివని మధు యాష్కీ అన్నారు సుధీర్ రెడ్డికి నీతి, నిజాయితీ ఉంటే సుజాత నాయక్ - మిగతా2లో

## సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం చరిత్రాత్మకం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ళ వార్డులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుంది తెలంగాణ రాష్ట్రమని ఈ నిర్ణయం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి సన్నబియ్యం సరఫరా చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.



## అదిలాబాద్‌లో కొత్త విమానశ్రయం

-మొదటిపేజీ తరువాయి

వివరణాత్మక ప్రతిపాదనను సమర్పించాలనికి సూచించబడింది. ఈ ఆమోదంతో.. విమానాశ్రయం వాయుసేన అవసరాలకు అనుగుణంగా ఉపయోగించబడే అవకాశాలు పెరగనున్నాయి. అంతే కాకుండా.. ఈ విమానాశ్రయం మరింత అభివృద్ధి చెందడానికి.. అవసరమైన మౌలిక సదుపాయాలు అందించబడతాయి. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని పౌర విమానయానంతో పాటు.. జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌గా అభివృద్ధి చేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వం దీని కోసం ప్రత్యేక ప్రణాళిక కూడా సిద్ధం చేస్తోంది. నూతన టర్మినల్ నిర్మాణం, విమానాల నిలిపివేత, నియంత్రణ టవర్ వంటి నిర్మాణాలు.. ప్రయాణికుల కోసం ఆధునిక ఫెసిలిటీల కల్పన వంటి ఏర్పాట్లు చేయనున్నారు. ఈ పనులన్నీ త్వరలో ప్రారంభించేందుకు ప్రభుత్వం కార్యాచరణను సిద్దం చేస్తోంది. ఆదిలాబాద్ ప్రాంతం అనేక విధాలుగా ప్రయోజనాలు పొందనుంది. అలాగే ఇక్కడి స్థానిక ఆర్థిక పరిస్థితులు కూడా మెరుగుపడనున్నాయి. భూముల ధరలకు రెక్కలొచ్చే అవకాశం ఉంది. ఇప్పటి వరకు అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతం.. హైదరాబాద్ వంటి ప్రాంతాలతో పోటీ పడనుంది. కొత్త ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలకు భారత వాయు సేన అనుమతి మంజూరు చేయడం గర్వకారణం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో అంతక ముందు.. మామునూర్ ఎయిర్‌పోర్ట్‌కు అనుమతులు సాధించిన ప్రభుత్వం.. తాజాగా ఆదిలాబాద్ జిల్లాలో కూడా ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు కీలక అడుగు పడింది. తెలంగాణలో కేవలం ఆరు నెలల వ్యవధిలోనే రెండు విమానాశ్రయాలకు అనుమతులు తెచ్చుకోవడం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అద్భుత కృషికి నిదర్శనం అన్నారు. విమానాశ్రయం కోసం ఆర్అం డ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులకు లేఖ రాయగా బుధవారం అక్కడి నుంచి సమాధానం వచ్చింది. ఆదిలాబాద్‌లో పౌరవిమా నాశ్రయానికి అనుమతి నేపథ్యంలో అక్కడ భవిష్యత్తులో ఎయిర్‌ఫోర్స్ ట్రెయినింగ్ సెం టర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ సనప్ బాజీరావు రామ్‌నాథ్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని పౌర విమానయానం, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా ఒక జా యింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌గా అభివృద్ధి చేయాలని సూచించారు. మరోవైపు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ వచ్చిన నేపథ్యంలో ఆదిలాబాద్ జి ల్లా ప్రజలతో పాటు, రాష్ట్ర ప్రజలకు ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. అనుమతుల మంజూరీలో సహకరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడికి ధన్యవాదాలు తెలిపారు.

# కార్పొరేటర్ సుజాత నాయక్‌కు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

-మొదటిపేజీ తరువాయి

బహిరంగ క్షమాపణ వేడుకోవాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. వనస్థలిపురం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధు యాష్కి గౌడ్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. మహిళలను గౌరవించాల్సిన సంస్కారం , సభ్యత సుధీర్ రెడ్డి కి లేదని విమర్శించారు. గిరిజన మహిళ కార్పొరేటర్ వ్యక్తిత్వాన్ని అవమానిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన సుధీర్ రెడ్డి ఇప్పటి వరకు క్షమాపణ చెప్పకపోవడం దుర్మార్గమన్నారు. మీ ఇంట్లో కూడా మహిళలు ఉన్నారు కదా ఇలానే ఎవరైనా మాట్లాడితే ఊరుకుంటావా అని ప్రశ్నించారు. ఏమాత్రం నీతి , నిజాయితీ ఉన్న సుధీర్ రెడ్డి కార్పొరేటర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినందున న్యాయపరంగా పోరాటం ఉంటుందని, పోలీసులు కూడా వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చేసిన తప్పుకు క్షమాపణ చెప్పకపోగా.. కాపాడాలని అసెంబ్లీ లాబీలలో సీఎం, మంత్రుల కాళ్ల పట్టుకొని బతిమిలాడుతున్నాడని ఆరోపించారు. సుధీర్ రెడ్డి మాట్లాడిన మాటలు సభ్య సమాజం అసహ్యించుకుంటుందని, ఆయన పార్టీ అధినేత కేసీఆర్ కూడా క్షమించటం లేదని పేర్కొన్నారు. సమయం వచ్చినప్పుడు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికి గత బీఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలలో రాని నిధులు .. 15 నెలల తమ రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంలో వచ్చాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మా ప్రభుత్వం.. నిధులు మంజూరు చేస్తే తట్టుకోలేక, దొంగ చాటున భూములు కబ్జాలు చేసే గల్లీ లీడర్లు, రౌడీ షీటర్లను వెంట వేసుకొని వెళ్లి సుధీర్ రెడ్డి కొబ్బరికాయలు కొడుతూ శంకుస్థాపనలతో డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. మీ తొట్టి గ్యాంగుల ఆటలు సాగవాని హెచ్చరించారు. పార్కులకు తాళాలు వేస్తున్నారని అబద్ధాలు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నాడని, పార్కుల పేరుతో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అక్రమ సంపాదనతో సుధీర్ రెడ్డి వేలకోట్లకు ఎదిగాడని ఆరోపించారు. మలక్ పేట్ లో సుధీర్ రెడ్డి సైకిల్ పై తిరిగే రోజుల్లో, తాను బైక్ పై తిరిగానని.. కానీ అక్రమ సంపాదనతో ఈరోజు సుధీర్ రెడ్డి వేలకోట్లకు పడగలెత్తాడని విమర్శించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ఆధ్వర్యంలో ప్రోటోకాల్ ప్రకారం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయని



అన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా అభివృద్ధి పనులకు తాను సహకరిస్తున్నానని, రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేపట్టాలన్నదే తన ఉద్దేశమన్నారు. ఈనెల 7న ఎల్బీనగర్ నియోజకవర్గం లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవానికి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు హాజరు అవుతున్నారని పేర్కొన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే కూడా వచ్చి కొబ్బరికాయ కొట్టవచ్చునని పేర్కొన్నారు. అంతేకాని తన జేబులో నుంచి డబ్బులు ఇస్తున్నట్లుగా దొంగ చాటుగా కొబ్బరికాయలు కొట్టి.. చిల్లర రాజకీయాలు చేయవద్దు అని హెచ్చరించారు. మంత్రిగారు హాజరయ్యే రోజున కొబ్బరికాయ కొట్టి ఆ నీళ్లు నెత్తిన చల్లుకొని సుజాత నాయక్ గారిని క్షమాపణ కోరాలని హితవు పలికారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వాగుల వెంకటేశ్వర రెడ్డి , బానోతు సుజాత నాయక్ , పీసీసీ సెక్రెటరీ గజ్జి భాస్కర్ యాదవ్ , డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహా యాదవ్ , చెన్నగోని రవీందర్ గౌడ్ , శ్రీపాల్ రెడ్డి , శశిధర్ రెడ్డి , మంజుల రెడ్డి , వేణుగోపాల్ యాదవ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ బుడ్డా సత్యనారాయణ నేలపాటి రామారావు , గణేష్ నాయక్ , యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సాయి నికేష్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గజ్జి శ్రీనివాస్ యాదవ్, బండి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం సుజాత రెడ్డి, వసంత, రాజేశ్వరి, రజిని రావు, అనసూయ కవిత, పుష్పనీలా, మణి శ్రీ, ఎస్టీ సెల్ ఎల్బీనగర్ అధ్యక్షులు రమేష్ నాయక్, భీముడి రామకృష్ణారెడ్డి, కోటగిరి శ్రీనివాస్, చెరుకు భవాని శంకర్, గుర్రం చంద్రశేఖర్, విజయ పాల్ రెడ్డి, బోడ రాజశేఖర్, తోకటి కిరణ్, కారుకొండ శివ, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వాన పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి

**హైదరాబాద్ :** రెండు తెలుగు రాష్ట్రాల్లో వాతావరణంలో ఒక్కసారిగా మార్పు కనిపించింది. కొన్ని జిల్లాల్లో ఎండలు దంచికొడుతుంటే.. మరికొన్ని జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ లో మండుతున్న ఎండల నుంచి ఉపశమనం లభించింది. అకస్మాత్తుగా మధ్యాహ్నం వేళ వాతావరణం మారి.. చాలా ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రాష్ట్రంలో పలు చోట్ల 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. పదర మండలం కోడోని పల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతిచెందారు. పొలంలో కూలీ పనులకు వెళ్లిన సమయంలో పిడుగులతో కూడిన భారీ వర్షం పడింది. పిడుగుపాటుకు పొలంలో పనిచేస్తున్న ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులను సుంకరి సైదమ్మ (35), ఈదమ్మ (55) గా పోలీసులు గుర్తించారు. మరో మహిళ సుంకరి లక్ష్మమ్మకు తీవ్రగాయాలు కాగా.. స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నాలుగు రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర తెలంగాణలో కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, మరి కొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ కూడా జారీ చేసింది. 2 నుంచి 4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గుతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఛత్తీస్ గఢ్, నైరుతి మధ్యప్రదేశ్ ప్రాంతాలలో సముద్ర మట్టానికి 1.5 కి.మీల ఎత్తులో చక్రవాత ఆవర్తనం కొనసాగుతోంది. మధ్య మహారాష్ట్ర నుంచి కొమరిన్ ప్రాంతం వరకు కొనసాగిన ఉత్తర దక్షిణ ద్రోణి ఈ రోజు బలహీనపడింది. ఈ కారణంతోనే తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు పడుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నేటి నుంచి 4 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు వివరించారు. ఉరుములు, మెరుపులు, వడగళ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**కరీంనగర్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను కరీంనగర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసి అమరుడైన దొడ్డి కొమురయ్య భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్త్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్యం మేరకు యువ వికాస రుణాలను సకాలంలో పంపిణీ చేయాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**రాజన్న సిరిసిల్ల :** రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్లతో సన్నాహక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ యువ వికాసం అమలుకు ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలను సకాలంలో పంపిణీ చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్ల తో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ. రాజీవ్ యువ వికాసం క్రింద మంజూరు చేసే యూనిట్ లకు మున్సిపాలిటీ, మండలాల పరిధిలో ఉన్న బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందని,

# మహిళా కార్పొరేటర్ కు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలి

**-టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ డిమాండ్**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)**

గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ పాలనలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గ తరువాత మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లోని ఎల్బీనగర్ నియోజకవర్గం డివిజన్లలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంటు సభ్యులు మధుయాష్కి గౌడ్ అన్నారు. గురువారం వనస్థలిపురం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల కతీతంగా ఈ ప్రాంతం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన ఓటమిని లెక్క చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎల్బీనగర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే ఉన్న, కార్పొరేటర్లుగా బిజెపి వాళ్లు ఉన్న ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్చార్జిగా తాను నియోజకవర్గము అభివృద్ధికి అడ్డుపడకుండా ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో జిహెచ్ఎంసి నుండి నిధులను గత 15 నెలలుగా తీసుకురావడం జరిగిందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి ప్రోటోకాల్ కు విరుద్ధంగా కొబ్బరికాయలు కొట్టడం పై ఉన్న శ్రద్ధ ప్రోటోకాల్ పై లేదన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు,శంకుస్థాపనలు జరిగినా ఆ జిల్లా ఇన్చార్జి మంత్రి చేతుల మీదుగా జరగవలసి ఉంటుందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు తన జేబులో నుండి ఇచ్చినట్లుగా పదే పదే మాట్లాడడం మానుకోవాలని, ఇప్పుడు ఉన్నది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అని ఆయన గుర్తించుకోవాలన్నారు. సుధీర్ రెడ్డి కళ్ళు తాగిన కోతి లాగా నువ్వు పదేపదే కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేస్తానంటూ తిరగవద్దని హితవు పలికారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ చంపాపేట్, హస్తినాపురం, మనసురాబాద్ కార్పొరేటర్ లతో అంటూ ప్రజాస్వామికంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఒక మహిళా కార్పొరేటర్ పై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. మహిళా కార్పొరేటర్ పై అనుచిత వ్యాఖ్యలతో ఎఫ్ఐఆర్ నమోదు కావడం జరిగిందని, మహిళా కమిషన్ కూడా నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా సుధీర్ రెడ్డి వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించవలసిన అవసరం ఉందన్నారు. సుధీర్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన ఊరట లభించలేదన్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలపై,మహిళల పట్ల గౌరవం, సిగ్గు శరం ఉంటే మహిళా కార్పొరేటర్ సుజాత నాయక్ కాళ్లు మొక్కి భేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. నువ్వు ఇతర ప్రాంతానుండి ఇక్కడకు వలస వచ్చావని తాను ఇక్కడే పుట్టి పెరిగానని సుధీర్ రెడ్డి సైకిల్ తొక్కేటప్పుడు తాను మోటార్ సైకిల్ పై తిరిగానని గుర్తించుకోవాలన్నారు. నీ తొట్టి గ్యాంగ్ తో చెరువులు కబ్జాలు చేయించి గ్యాంగును వెనకేసుకు వస్తే ఇక్కడ బెదిరే వాళ్లు ఎవరూ లేరని నీ ఆటలు ఇక సాగవు అని హెచ్చరించారు. కొబ్బరికాయలు కొట్టిన నీళ్లతో కార్పొరేటర్ సుజాత కాళ్లు కడిగి క్షమాపణ కోరాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి గెలిపించిన ప్రజలను మనసులో పెట్టుకొని సీఎం అయిన తర్వాత ఎల్బీనగర్ నియోజకవర్గం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు. కోట్లాది రూపాయలతో ఎల్బీనగర్ నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయానికి వెళ్లి చేసిన పాపాలకు క్షమాపణ చెప్పుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుజాత నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బుడ్డా సత్యనారాయణ, రవి, గజ్జి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కళ్లెం సుజాత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం





**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- ఊరెళ్ళ వార్డులో సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**చేవెళ్ల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):**

పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం చరిత్రాత్మకం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ళ వార్డులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుంది తెలంగాణ రాష్ట్రమని ఈ నిర్ణయం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి సన్నబియ్యం సరఫరా చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చేవెళ్ల వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మర్పల్లి కృష్ణారెడ్డి, ఊరెళ్ళ మాజీ సర్పంచులు జహంగీర్, ఊరడి నర్సింలు, సునుగంటి కుమార్, శివకుమార్ గుప్తా, శ్రీపాల్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ విట్టలయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, మల్లేష్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, వీరస్వామి, డీలర్ బుచ్చయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి, ఆర్ కుమార్, బాయికాడి నరసింహులు, ఎండి యూసుఫ్, మహమ్మద్ చాన్, ఆనందం, అనిల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అభాగ్యులకు సేవ్ ది గర్ల్ చైల్డ్ చేయూత

**-నిత్యావసరాలతో పాటు బాత్రూం నిర్మాణం**



**హైదరాబాద్ ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)**

సేవ్ ద గర్ల్ చైల్డ్ సంస్థ నుండి చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మునుగోడులో ఓ కుటుంబానికి భరోసాగా నిలిచారు. ఆనారోగ్యంతో మంచాన పడ్డ తల్లి, మానసిక స్థితి సరిగ్గా లేని ముగ్గురు ఆడపిల్లల కథనాన్ని చదివి చలించిపోయారు. వెంటనే వారికి సహాయం చెయ్యాలని నిశ్చాయించుకున్నారు. హైదరాబాద్ నుండి సంస్థ బృందం బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు తీసుకెళ్లారు. గ్రామ ప్రజల సమక్షంలో వారికీ అందజేశారు. బాత్రూమ్ కట్టిస్తానని హామీ ఇస్తూ, పనులు చేపట్టారు. భవిష్యత్తులో సంస్థ నుండి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సేవ్ ద గర్ల్ చైల్డ్ బృందం నుండి రాజేంద్ర, జి. హరి ప్రకాష్, కోమటి రమేష్ బాబు, నాగేంద్ర పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.3,39,000/- సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 15 చెక్కులను లబ్ధిదారులు అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, భారత్ కుమార్, సీనియర్ నాయకులు ఉట్ల శ్రీహరి, గణేష్ మరియు నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం హెచ్ సి యూ విద్యార్థులపై దుర్మార్గంగా వ్యవహరిస్తే ఊరుకోము

**-జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :**




హెచ్ సి యూ భూములను అమ్ముతేనే ఖజానా నిండుతుందా, పర్యావరణ పరిరక్షణ లో ప్రభుత్వానికి బాధ్యత లేద, యూనివర్సిటీ భూముల కోసం పోరాడుతున్న విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టడం వారిపై కేసులు పెట్టడం దుర్మార్గం అని జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులపై వెంటనే కేసులు కొట్టివేయాలని, హెచ్ సి యూ 400 ఎకరాల ఆక్రమణ ఆపివేయాలని, లేనిచో జనసైనికులు ఉద్యమించడం తప్పదని అన్నారు.

## శ్రీ అతీనా అకాడమీ స్కూల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి సాయిబాబా కాలనీలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ అతీనా అకాడమీ స్కూల్ ను ప్రారంభించారు..అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను విక్షించి వారిని అభినందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే భద్రపరిచి ఉంటుందని అన్నారు..విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు.. శ్రీ అతీనా అకాడమీ స్కూల్ వ్యవస్థాపకులకు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ కత్తి శ్రీకాంత్, నాగరాజు, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,రాముగౌడ్, కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి, బైరి శివకుమార్ గౌడ్, మల్లేష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్, శేషాద్రి యాదగిరి, సాయి యాదవ్, సదానందం పాటు తదితరులు పాల్గొన్నారు..

## ఈ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉండాలని గత పాలకులు కోరుకున్నారు

**-కొన్ని రాజకీయ పార్టీలు అబద్ధాల మీద బతుకుతున్నాయి**

**-తెలంగాణ ఎన్ఎస్ యుఐ నాయకులు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద కక్షతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్న ప్రధాన ప్రతిపక్షం న్యాయంగా ప్రభుత్వానికి రావాల్సిన భూమిని అడవి కింద జమకట్టి తెలంగాణ అభివృద్ధికి అడ్డుపుల్ల వేస్తున్న బీఆర్ఎస్ కుళ్ళు రాజకీయలను సమర్థిస్తూ పోతే రాష్ట్రానికి తిరోగమనం తప్పదని తెలంగాణ ఎన్ఎస్ యుఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మోకాలు అడ్డుతున్న కేటీఆర్ గ్యాంగ్ ను ఇలానే ఉపేక్షిస్తే రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తుందని, ఈ గులాబీ గుంటనక్కల దళం అన్నారు. కేటీఆర్ నీ కుళ్ళు రాజకీయాలు నేడు విద్వేషాలు రెచ్చగొట్టడానికి పనికిరావొచ్చేమో గాని, నువ్వు ఉసి గొల్పిన పిల్లలకు నిజం తెలిసినవాడు నీ మొహం మీద ఊయక మానరని, మనకి అభివృద్ధి చేయడం ఎలాగూ రాదు చేసే వాళ్ళను చూస్తే ఓర్వ లేకపోతున్నారని అన్నారు. ఇకనైనా ఆ కుళ్ళు బుద్ధి మాని రాష్ట్ర ప్రయోజనాలకై రాజకీయం చేయాలని, లేదంటే తెలంగాణ సమాజం క్షమించలేని ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.

# సంపన్నుల బియ్యం పేదలకు పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీ ఘనత

## దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి










**-జోగిపేట గంజి మైదానంలో సన్న బియ్యం పంపిణీ నీ ప్రారంభించిన మంత్రి**

**-చౌక ధరల దుకాణల ద్వారా పౌష్టికాలతో కూడిన నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ**

**-మార్కెట్ కమిటీ మైదానంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన మంత్రి**

**సంగారెడ్డి, ఏప్రిల్ 3 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సంపన్నులు తినే సన్న రకం బియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా రాష్ట్రంలోని నిరుపేద ప్రజలందరికీ పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం జోగిపేట గంజి మైదానంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో చౌక ధరల దుకాణాల ద్వారా నాసిరకం బియ్యం సరఫరా జరిగేది అని ఆ బియ్యాన్ని ప్రజలు ఎవరు తినేవారు కాదన్నారు. దీంతో నాసిరకం బియ్యం రీసైక్లింగ్ జరిగిందని ప్రాంతాలకు అమ్ముకునేవారని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సన్నధాన్యానికి క్వింటాల్కు రూ. 500 బోనస్ ఇవ్వడంతో పాటు రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల వద్ద స్వర్ణ బియ్యం క్వింటాలకు రూ. 500 బోనస్ చెల్లించి సేకరించిందన్నారు. సేకరించిన ధాన్యాన్ని మర ఆడించి రాష్ట్రంలోని చౌక ధరల దుకాణాల ద్వారా లబ్ధిదారులు పంపిణీ చేసే పథకాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయాణించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా పౌష్టికాలతో కూడిన ఎఫ్ ఆర్ కె సన్న రకం బియ్యం ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున 1,81,686 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రతినెల సరఫరా చేస్తున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో 846 చౌక ధరల దుకాణాల ద్వారా 78,728 తెల్ల రేషన్ కార్డులు,, 26,115 అంత్యోదయ కార్డులు,100 అన్నపూర్ణ కార్డుల ద్వారా ప్రతినెల 12,32,274 లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలో నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని పౌష్టికాలతో కూడిన సన్న బియ్యం తిని ఆరోగ్యవంతంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతం కోసం దేశం డీలర్లు పౌరసరఫరాల రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాస ప్రయాసలకు ఓర్చి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ బియ్యం పంపిణీ వల్ల నిరుపేద ప్రజలకు సంపన్నుతిని సనరకం బియ్యం అందడంతో పాటు రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అందరు మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి పౌరసరఫరాల శాఖ డిఎం రాజేశ్వర్ అంబదాస్ ఆర్డీవో పాండు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో సర్వదేవత మూల మంత్ర జపంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ,గండిమైసమ్మ గణేష్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన సర్వదేవత మూల మంత్ర జపంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు...అనంతరం శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించబోయే శ్రీ గణపతి, శ్రీ సుబ్రమణ్య స్వామి, నాగదేవత,నవగ్రహాలను దర్శించుకున్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.. శ్రీ వీరాంజనేయుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, రాము గౌడ్,మల్లేష్ యాదవ్, గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, పూలెందర్ రెడ్డి, సుజిత్, మధుకర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య








**-రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**సంగారెడ్డి , ఏప్రిల్ 3 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

స్థానిక సంగారెడ్డి పట్టణం లో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమనికి రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా పాల్గొని ,దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య పోరాట యోధుడు అని కొనియాడారు.ఆధిపత్యానికి, అహంకారానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన 'తెలంగాణ సాయుధ పోరాటం' మిగతా ప్రపంచ పోరాటాల కంటే భిన్నమైనదన్నారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని ,ఈ స్ఫూర్తే నియంత పోకడలను నిలువరించడానికి అవసరమైన భావజాలాన్ని అందించిందని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంతో ఈ ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలనుకున్న మిలిటరీ పాలనకు ఎదురొడ్డి 4000 మంది కార్యకర్తలు అమరులైనారు. ఆ కోవలో అమరుడై, తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తినిచ్చినవారే దొడ్డి కొమురయ్య అని కొనియాడారు .జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య గ్రామాల్లో ప్రజలు వెట్టిచాకిరి రద్దు కోసం ఉద్యమలు చేశారని గుర్తు చేశారు. గొప్ప పోరాట యోధుడు గా ప్రజల్లో చిరస్మయులు గా ఉంటారన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను సాక్షదాయాలతో సహా బయటపెడతాం

**-కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :**




పది సంవత్సరాల బిఆర్ఎస్ గవర్నమెంట్ లో జరిగిన అవినీతి అక్రమాలను సాక్షాధారాలతో సహా బయట పెడతామని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హెచ్చరించారు. హెచ్ సి యూ భూమి వివాదం పై బిఆర్ఎస్, బిజెపి విధానాలపై రమేష్ బాలానగర్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ హెచ్ సి యూ భూముల వివాదాన్ని విద్యార్థులను ముందు పెట్టి రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. కూకట్ పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు హెచ్ సి యు భూములపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం ముఖ్యమంత్రిని విమర్శించడంపై ఆయన ఘాటుగా స్పందించారు. దొంగే దొంగ అన్నట్లు కృష్ణారావు తీరు ఉందన్నారు. గత 1 ఏళ్లలో కూకట్ పల్లి నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, శిఖం భూములు చివరకు నాలాలను సైతం వదలకుండా కబ్జా చేసాడని వీటన్నింటి వ్యవహారం బయటకు తీస్తామని ఎమ్మెల్యే తీరును ఎండగడతామని రమేష్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ప్రభుత్వానికి చెందిన ప్రతి ఇంచ్ భూమిని కాపాడుకుంటున్నామని హౌసింగ్ బోర్డ్ కు చెందిన ప్రతి కాళీ స్థలానికి ఫెన్సింగ్ వేస్తున్నామన్నారు. యూనివర్సిటీ కి చెందిన ఒక అడుగు భూమి కూడా ప్రభుత్వం తీసుకోదని విద్యార్థులు ఆందోళన విరమించాలని సూచించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమం పేరుతో 1200 మంది విద్యార్థులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ ది అని ఇప్పుడు కూడా హెచ్ సి యూ విద్యార్థులను రాజకీయంగా వాడుకోవాలని చూస్తోందన్నారు. ప్రజా సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం 16 గంటలు పనిచేస్తున్నారని పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం, స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతకు శిక్షణ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కేసీఆర్ చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు రేషన్ కార్డులు ఇతర సంక్షేమ కార్యక్రమాలు కేవలం నోటిమాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు. సన్న బియ్యం తో పాటు మరో 9 నిత్యావసర వస్తువుల కిట్ ను ప్రజలకు త్వరలోనే అందించనున్నట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ కు ఇక భవిష్యత్తులో పుట్టగతులు ఉండబోవన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, లక్ష్మయ్య, దండగుల యాదగిరి, పుష్ప రెడ్డి, గోపిశెట్టి రాఘవేంద్ర, కుక్కల రమేష్, మేకల రమేష్, మధు గౌడ్, ఐజాచ్, శివ చౌదరి, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

**-కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :**

బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఐయామ్ లో జరిగిన అభివృద్ధిని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరుగుతున్న విధ్వంసాన్ని ముఖ్యంగా శేర్లింగంపల్లి లో హెచ్ సి యూ లో జరుగుతున్న విధ్వంసం ప్రజలకు వివరించాలని సూచించారు. ముఖ్యంగా ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఇప్పటికే ప్రజలు గమనిస్తున్నారని, నాడు కెసిఆర్ ప్రకృతిని కాపాడుతూ హరితహారం పేరుతో చెట్లు నాటి జీవరాశులకు, భవిష్యత్ తరాలకు ప్రాణాధారమైన ఆక్సిజన్ శాతాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా చెరువులు, కుంటలు ప్రాజెక్టులతో జలకళతో తెలంగాణ రాష్ట్రం పరిపూర్ణంగా ఉండేదని, కానీ నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని ఎక్కడ చూసినా ఎండిన చెరువులు, కుంటలు, అభివృద్ధి పేరుతో చెట్లు నరకడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఇవన్నీ కూడా ప్రజలకు తెలియ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా రాబోయే రోజుల్లో అధికారంలోకి వస్తుందని ప్రతీ కార్యకర్తను కూడా పార్టీ గుర్తుపెట్టుకుని వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ నెల 27వ తేదీన జరుగు ప్లీనరీ కార్యక్రమాన్ని విజయం వంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, గోపరాజు శ్రీనివాస్ రావు, కలిదిండి రోజా, బిఎస్ ఎం కిరణ్ యాదవ్, మెడ్ ప్లస్ శ్రీనివాస్, సయ్యద్ ముజిద్, మారబోయిన రవి యాదవ్, శ్రీకాంత్, సాయి మిద్దెల మల్లారెడ్డి, ఆర్కే గౌడ్, తిరుమలేష్, శ్రీనివాస్ గౌడ్, సలీం పాషా, బాబు మియా, ఎడివ శ్రీకాంత్, పందరి శ్రీకాంత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హెచ్ సి యు భూములను అన్యాక్రాంతం చేస్తున్న ప్రభుత్వానికి నిరసన

**-ప్లకార్డులు ప్రదర్శించిన బిజెపి నాయకులు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ యన్.వంశీ రెడ్డి ఆధ్వర్యంలో వివేకానంద నగర్ లోని వివేకానంద స్వామి విగ్రహం దగ్గర గురువారం హెచ్ సి యు అడవి ప్రాంతాన్ని అన్యాక్రాంతం చేస్తున్న ప్రభుత్వంపై నిరసనగా ప్లకార్డుల ప్రదర్శన కార్యక్రమాన్ని బిజెపి నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ భూమిగా వర్ణించుకుంటున్న కంచేనా గచ్చిబౌలి హెచ్.సి.యు (హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ) అటవీ ప్రాంతాన్ని నిర్మానుషంగా అందులో ఉన్న జీవరాశులకు నివాసాని కోల్పోయే విధంగా, దేశానికి జాతీయ పక్షి అని చెప్పుకునే మనం ఈరోజు మన రాష్ట్ర ప్రభుత్వం మన జాతీయ పక్షికి మనుగడ లేకుండా పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలిగించే విధంగా కాంక్రీట్ జంగల్ గా సృష్టించి భవిష్యత్తులో హైదరాబాదుకు తీవ్రమైన ప్రకృతి ప్రక్రూపానికి గురయ్యే విధంగా చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తన చర్యలను వెంటనే వెనక్కి తీసుకొని ప్రకృతిని రక్షించాలని వంశీ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు శ్రీహరి యాదవ్, నర్సింగరావు, శంకరన్న, శ్రీనివాస్, గోపాలరావు, రేపన్ రాజు, భాస్కర్ రెడ్డి, వేణు, మమత, జైయశ్రీ, రేణుక, సందీప్, నరేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

**-టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ , మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ గురువారంరోజు పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. వివిధ అనారోగ్యాల కారణం తో నిత్యం ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం మధుయాష్కీ గౌడ్ సంప్రదించారు. స్పందించిన ఆయన మంత్రి శ్రీధర్ బాబు ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించారు. ఈ మేరకు మన్సూరాబాద్ కు చెందిన తంగేళ్ల పవన్ రూ.35, వేలు బి.యన్.రెడ్డి నగర్ కు చెందిన చింతకాయల ఆంజనేయులు రూ 60వేలు, లింగోజిగూడ మారుతి నగర్ కు చెందిన తిప్పర్తి అనసూయ రూ.59 వేలు లింగోజిగూడ ధర్మపురి కాలనీ చెందిన గోరంట రాజేంద్రప్రసాద్ రూ.85 వేలు, బాలాపూర్ కు చెందిన తాళ్ల అశోక్ కుమార్ గౌడ్ రూ.60 వేలు సరూర్నగర్ వైశాలి నగర్ కు చెందిన అన్నం తరుణ్ రెడ్డి రూ. 60 వేలు లకు చెక్కులను మధుయాష్కీ గౌడ్ గురువారం వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ తో ఎంతోమంది పేదలకు వైద్య సహాయం అందుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి పనిచేస్తుందని ఈ సందర్భంగా అన్నారు

## ఇన్నోవిన్ డేను ప్రారంభించిన మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్




**ముషీరాబాద్, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :**

హరిత ఆర్థిక వ్యవస్థను రూపుదిద్దడంలో భాగంగా ఇన్నోవిన్ డేను ప్రారంభించినట్లు మారికో లిమిటెడ్ చైర్మన్, మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు హర్ష్ మారివాలా గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వాతావరణ సమస్యలను ఎదుర్కోవడం, వ్యవసాయంలో మార్పులు తీసుకురావడం, నీటి కొరతను పరిష్కరించడం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాలను ఫర్నిచర్ గా మార్చడం, పారిశ్రామిక ఉద్గారాలను విలువైన రసాయనాలుగా మార్చడం, అరుదైన భూ అయస్కాంత రహిత మోటారు వ్యవస్థలను అభివృద్ధి చేయడం, గాలి నుంచి తేమను వెలికి తీయడం వంటివాటిని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ అధిపతి సురంజనా ఘోష్, ఎస్4ఎస్ టెక్నాలజీస్ సీఈఓ వైభవ్ టిడ్కే, ఆటంబర్గ్ టెక్నాలజీస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అరీందమ్ పాల్ పాల్గొన్నారు.

## సనాతన ఎంటర్ప్రెన్యూర్స్ అసోసియేషన్ సీ (ఎస్ఈఏ) ఆధ్వర్యంలో శ్రీ సీతరామ కళ్యాణం...ఉగాది పురస్కారాలు

**-వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న ప్రముఖ వ్యక్తులకు సన్మానం**

**-టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ (ఎస్ఈఏ)జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :**

సనాతన ఎంటర్ప్రెన్యూర్స్ అసోసియేషన్ ఎస్ఈఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాల 2025 ప్రధానోత్సవ బ్రోచర్ ని టీపీసీసీ అధికార ప్రతినిధి, ఎస్ఈఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం ఇందుమతి శ్రీరంగం దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ ఈ నెల 5న ఉప్పల్ భాగయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీ మంగళ శాసనాలతో స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ సీతారామ స్వామి వారి కల్యాణ మహోత్సవం జరుగుతుందని, అనంతరం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఉగాది వేడుకల సంబరాలు పురస్కరించుకొని బ్రాహ్మణ సమాజానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు ఇతర రంగాలలో విజయం సాధించిన ప్రముఖ వ్యక్తులను సన్మానించనున్నారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సోదరీసోదరమణులందరు పెద్ద ఎత్తున హాజరై ఉగాది పురస్కారాలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారల కన్వీనర్ ఆర్ సి మూర్తి, సీ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమిత్, సీ తెలంగాణ అధ్యక్షులు సాయి ప్రసాద్, సమన్వయకర్త శరన్ కండల, జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ పీసపాటి, శ్రీరంగం ఫౌండేషన్ కో- చైర్పర్సన్ శ్రీమతి ఇందుమతి శ్రీరంగం, మహిళా విభాగం కార్యదర్శి శిరీష పుల్లే, రాజ్య లక్ష్మి యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, శశి హరి, పవన్, లక్ష్మి మోహన్ తదితలులు పాల్గొన్నార్గు,

## హెచ్ సి యు భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలి

**- విద్యార్థులపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలి**

**- ఓయూలో అప్రజాస్వామిక సర్కులర్ ను వెనక్కి తీసుకోవాలి**

**- పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాజేష్.**




**చేవెళ్ల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూ ఆక్రమణ నిలిపివేయాలని, పర్యావరణాన్ని, జీవవైవిద్యాన్ని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పిడిఎస్ యు డిమాండ్ చేసింది. విద్యార్థులు చేస్తున్న ఆందోళనలు పట్టించుకోని ప్రభుత్వ మొండి వైఖరికి నిరసిస్తూ గురువారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ జిల్లా నాయకులు కొజ్జంకి జైపాల్, శ్రీకాంత్, అశోక్, ప్రభాస్,లను చేవెళ్ల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు ) ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ... రాష్టంలో అసమర్ధ పాలన సాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాసే విధానాలు మానుకోవాలన్నారు. తెలంగాణ సర్కారు విద్యార్థుల పట్ల నిరంకుశత్వం వీడి సమస్యలు చర్చించాలని డిమాండ్ చేశారు. అరెస్టైన విద్యార్థులను వెంటనే విడుదల చేసి కేసులు ఉపసంహరించుకోవాలన్నారు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీలో అప్రజాస్వామిక సర్కులర్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తమ అతి పెద్ద ద బ్రిలియెన్స్ డైమండ్ జ్యూవలరీ షో

**బి పంజాగుట్టా హైదరాబాద్ కు తెచ్చిన జోయాలుక్కాస్**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):**

జోయాలుక్కాస్, ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువలర్, 3 నుండి 20 ఏప్రిల్ 2025 వరకు తమ పంజాగుట్ట షోరూంలో ప్రసిద్ధి చెందిన జోయాలుక్కాస్ బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీని ప్రకటించడంతో హైదరాబాద్ ఎన్నడూ లేనంత ప్రకాశవంతంగా మెరవడానికి సిద్ధమైంది.ఈ గొప్ప ఎగ్జిబిషన్ ఈ సంవత్సరంలో అతి పెద్ద డైమండ్ జ్యువలరీగా హామీ ఇవ్వనుంది, డైమండ్స్, అన్ కట్ డైమండ్స్ మరియు ప్రెషస్ జ్యువలరీ యొక్క ప్రత్యేకమైన కలక్షన్ ను ప్రదర్శించనుంది.ఈ గొప్ప ఎగ్జిబిషన్ లో డైమండ్ జ్యువలరీలో ఇంతకు ముందు చూడని స్టైల్స్,జోయాలుక్కాస్ వారి ఉత్తమమైన కళాపనితనానికి ఉదాహరణలు,డిజైనర్ వివరాలు ప్రదర్శించబడతాయి.ప్రతి గొప్ప ఆభరణం ఈ ఎగ్జిబిషన్ గురించి ప్రత్యేకంగా రూపొందించబడింది,జోయాలుక్కాస్ బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షోలో కలక్షన్ ప్రత్యేకంగా లభించేలా చేసింది.డైమండ్ ను,జ్యువలరీని అభిమానించే వారి కోసం, బ్రిలియెన్స్ ను మొదటిగా వీక్షించి ఈ కళాఖండాలను సొంతం చేసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం. డైమండ్స్ కోసం,కళాపనితనంలో శ్రేష్టతకు మా నిబద్ధత కోసం ద జోయాలుక్కాస్ బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షో మా అభిరుచిని సంబరం చేస్తుంది,అని జాయ్ అలూక్కాస్,ఛైర్మన్ జోయాలుక్కాస్ ఎండి అన్నారు.ఈ ప్రత్యేకమైన ప్రదర్శన మా కస్టమర్ల కోసం జీవితంలో ఒకసారి పొందే అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది, విలక్షణమైన మరియు పరిపూర్ణంగా తయారు చేయబడిన జ్యువలరీని వారికి అందిస్తోంది.ఉత్తమమైన జ్యువలరీని గొప్పగా ప్రశంశించే ప్రదేశంగా నిలిచిన హైదరాబాద్ కు ఈ సాటిలేని కార్యక్రమాన్ని తీసుకురావడానికి మేము ఆనందిస్తున్నాము. సాటిలేని డిజైన్లు,ప్రపంచ స్థాయిక చెందిన కళాపనితనం చూపించడానికి అదనంగా, బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షో డైమండ్ జ్యువలరీ పై సాటిలేని ఆఫర్లు అందిస్తుంది.రూ.1 లక్ష,అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యువలరీని కొనుగోలు చేసిన కస్టమర్లు 1గ్రా గోల్డ్ కాయిన్ ను ఉచితంగా పొందవచ్చు. మీరు ప్రత్యేకమైన సందర్భం కోసం స్టేట్మెంట్ ఆభరణాన్ని కోరుకుంటున్నా లేదా మీ కలక్షన్ కు చేర్చడానికి శాశ్వతమైన సంపదను చేర్చాలని భావిస్తున్నా,ఈ ఎగ్జిబిషన్ లో ప్రతి ఒక్కరి కోసం ఏదో ఒకటి ప్రత్యేకమైనది లభిస్తుంది. డైమండ్ మరియు ప్రెషస్ జ్యువలరీలో ఉత్తమమైనది కనుగొనే ఈ సాటిలేని అవకాశాన్ని కోల్పోవద్దు.

## మాత్మ గాంధీ జ్యోతిరావు పూలే ఎక్స్ లెన్సీ అవార్డు-2025కు ఆర్.కృష్ణయ్య ఎంపిక

హైదరాబాద్, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :

బీసీ దళపతి విప్లవ నేత నిత్య పోరాట యోధుడు, మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ ఆర్.కృష్ణయ్యను ఈ ఏడాది మాత్మ గాంధీ జ్యోతిరావు పూలే ఎక్స్ లెన్సీ అవార్డు-25కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ మహమ్మద్ అక్తర్ అలీ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర శాఖ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే అవార్డును ఆర్.కృష్ణయ్యకు ఎంపిక చేశామన్నారు. ఈనెల 11న ఉ.11:30కు నిమిషాలకు విద్యానగర్ లోని తన నివాసం బీసీ భవన్ లో సమావేశం హాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యకు శాలువా, పూలమాల, మెమొంటో సన్మాన పత్రంతో ఘనంగా సన్మానిస్తున్నట్లు తెలిపారు. ఆర్.కృష్ణయ్య ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్ఎం మొదటి ర్యాంక్, 1982లో ఎంఏ యూనివర్సిటీ మెరిట్ రెండో ర్యాంకు 1984లో 1982 ఉస్మానియా యూనివర్సిటీ పీజీ లా కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షులుగా 95 శాతం ఓట్లు సాధించారు. 1973 -75 హాస్టల్ విద్యార్థి సంఘం అధ్యక్షులుగా, 1978లో రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసి, 1987లో బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేశారు. 1990లో మండల్ కమిషన్ ఉద్యమానికి రాష్ట్ర అధ్యక్షులుగా, 1972 నుంచి విద్యార్థి సంఘం నాయకుడుగా ఎన్నో ప్రశంసలు అందుకున్నారు. 1980లో రాష్ట్రంలో ప్రవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో



స్థాపించినప్పుడు బీసీలకు 25 శాతం అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ చిన్నారెడ్డితో చర్చలు జరిపి విజయం సాధించారు. ఇ బీసీలకు స్కాలర్షిప్ పెట్టాలని ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో బ్రాహ్మణ, వైశ్య,రెడ్డి, వెళ్ళామా, కమ్మ కాపు తదితర కులాల్లో అప్పటి ముఖ్యమంత్రి టి.అంజయ్యతో చర్చలు జరిపి ఈబి సీలకు స్కాలర్షిప్ లు పెట్టాలని ఒత్తిడి చేసి, ప్రతి సమస్య పరిష్కారానికి ధర్నాలు, ప్రదర్శనలు, రాస్తారోకోలు గెరావులు ఆఫీసుల ముట్టడి, అసెంబ్లీ ముట్టడి లాంటి ఆందోళన ఉద్యమాలు 50 సం.లుగా నిరంతరం బీసీ సంక్షేమ అభివృద్ధికై ఎనలేని కృషి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియమాకాల్లో 27 శాతం రిజర్వేషన్లు అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావుతో చర్చించి విజయం సాధించారు. ఏ పార్టీ కూడా కృష్ణయ్యను నాయకుడిగా తయారు చేయలేదు. ఆయన కృషితో రాత్రింబవళ్లు నిజాయితీగా సేవ చేయడంలో ఉద్యమాలకు న్యాయకత్వం వహించడంలో ప్రజలే ఆయనకు నాయకుడిగా గుర్తించారు.

## హెచ్ సి యు విద్యార్థులపై లాఠీచార్జ్ దుర్మార్గం





**- బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుండే గణేష్**

**- విద్యార్థులపై దాడిని ఖండిస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం**

చేవెళ్ల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై పోలీసులు లారీ చార్జి చేయడం దుర్మార్గమని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుండె గణేష్ అన్నారు. హెచ్సీయూ విద్యార్థులపై లాఠీ చార్జ్ కు నిరసనగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెల్ల మహేందర్ పిలుపు మేరకు గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఖండిస్తూ, భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలుపుతూ సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విశ్వవిద్యాలయ భూములను, పర్యావరణాన్ని, విద్యార్థుల హక్కులను కాపాడే దిశగా బీజేవైఎం ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిరంకుశ విధానాలను తిప్పికొట్టే వరకు నిరసనలు కొనసాగుతాయని తెలిపారు. వెంటనే హెచ్సీయూ భూముల వేలాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అత్తేలి అనంత్ రెడ్డి, డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రాజ మల్లేష్, శివకుమార్, ప్రవీణ్, భాస్కర్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, మల్గారి మధుకర్ రెడ్డి బిజెపి నాయకులు కుంచం శ్రీనివాస్, బర్ల కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, గోవర్ధన్, శ్రీకాంత్ కరుణాకర్, శివ శంకర్ గౌడ్,నితీష్ రెడ్డి, శివ కుమార్ గౌడ్, రిషికేష్, రాజు, మైసూరా రెడ్డి, వెంకటేష్, చాకలి శ్రీనివాస్, మహేష్ సాయి, శ్రీరాములు, శ్యామ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు గడ్డి కొమురయ్య

**-ఆయన చేసిన సేవలు మరువలేనివి**

**-బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున పాటిల్**

సంగారెడ్డి , ఏప్రిల్ 3 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-



నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు గడ్డి కొమురయ్య -ఆయన చేసిన సేవలు మరువలేనివని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్ కొనియాడారు. సంగారెడ్డి పట్టణం లోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి గురువారం బీసీ సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య పోరాట యోధుడు అని కొనియాడారు. ఆధిపత్యానికి, అహంకారానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన 'తెలంగాణ సాయుధ పోరాటం' మిగతా ప్రపంచ పోరాటాల కంటే భిన్నమైనదన్నారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని ,ఈ స్పూర్తే నియంత పోకడలను నిలువరించడానికి అవసరమైన భావజాలాన్ని అందించిందని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంతో ఈ ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలనుకున్న మిలిటరీ పాలనకు ఎదురొడ్డి 4000 మంది కార్యకర్తలు అమరులైనారు. ఆ కోవలో అమరుడై, తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్పూర్తినిచ్చినవారే దొడ్డి కొమురయ్య అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ప్రభు గౌడ్, కిష్టయ్య తో పాటు జిల్లా బీసీ సంఘం కార్యవర్గం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..!

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగ నరసింహ**



నందిగామ, ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):

పెద్ద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ అన్నారు. గురువారం నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపేందుకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నారు. గత ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రజా పాలనలో రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవపేట రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్, రాంచందర్, జంగయ్య, నాగేందర్, మహిపాల్, జ్ఞానేశ్వర్, రాజేశ్వర్, రాధాకృష్ణ, శ్రీను నాయక్, మల్లేష్, పాండు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెతికి తీయాలి


నందిగామ, ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):



చిన్నప్పటి నుంచే విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించి వారిని ప్రోత్సహించినట్లయితే వారు గొప్ప వ్యక్తులుగా జీవితంలో నిలబడుతారని ప్రిన్సిపాల్ జయశ్రీ అన్నారు. నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఉన్న హిప్పో క్యాంపస్ విద్యార్థులు సొంతంగా వారి జ్ఞానంతో పుస్తకాలు వ్రాసారు అని అన్నారు. విద్యార్థులు రాసిన పుస్తకాలు స్కూల్ ప్రబూరితం చేసి పిల్లలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీకళ, వెంకటేశ్వర్ రావు, మేనేజర్ శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


## నారాయణ ఖేడ్ లో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవం.

కల్హే ర్. 3. ఏప్రిల్ ప్రజా జ్యోతి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో ని మండల కేంద్రాలలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాడానికి అంకురార్పణ చేసి తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని నారాయణఖేడ్ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ కురుమ అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భూమి కోసం, భుక్తి కోసం, బానిసత్వ విముక్తి కోసం, ప్రాణాలకు తెగించి వీరోచితంగా పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు అంజన్న, సిర్గాపూర్ మండల్ అధ్యక్షులు సంతోష్ కురుమ, కల్హే ర్ శంభు గంగా దాస్. ఎన్నాళ్ల సాయి. నారాయణఖేడ్ మండల్ అధ్యక్షులు దత్తు కుర్మా, తుకారం కురుమ, శంకర్, మనూర్ మండల కార్యదర్శి రమేష్ కుర్మా, శంకర్ కురుమ, సాయి గోండ, కృష్ణ బోరంచ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మొయినాబాద్ సురంగల్ గ్రామంలో సన్నబియ్యంను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య





**-మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్**

**మొయినాబాద్, మార్చి 03:( ప్రజా జ్యోతి)**

పేద ప్రజలకు మూడు పూటల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యదయ్య అన్నారు. గురువారం మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సురంగల్ గ్రామంలో రేషన్ దుకాణంలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి , తహాసీల్దార్ గౌతమ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దొడ్డు రకం బియ్యంను పంపిణీ చేసినప్పుడు కొందరు తినలేక నల్లబజార్ తరలించారని భావించిన ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యంను పంపిణీ చేస్తే ప్రజలు సద్వినియోగం చేసుకుంటారని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రజలు రేషన్ దుకాణం ద్వారా వచ్చిన బియ్యంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు అందజేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి , ఏఎంసీ డైరెక్టర్లు సత్యనారాయణ, శ్రీనివాస్, సీనియర్ నాయకులు గడ్డం వెంకట్రెడ్డి, ఈగ రవీందర్రెడ్డి, నిర్దుల మహేందర్ రెడ్డి, ఏ., శ్రీనివాసయాదవ్, వై జైపాల్రెడ్డి, భాస్కరాచారి, హనుమంత్యాదవ్, రాజుగౌడ్, ఎన్ రాములు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేష్ రెడ్డి, నాయకులు యాదగిరి చారి, ఎండీ మహేబూబ్, ఎండీ షఫీ, విజయరాజు, గుర్రాల భాస్కర్, అనిల్ ముదిరాజ్,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి

**-ఎంపీడీఓ గీతా రెడ్డి**

**శామీర్ పేట్, ఏప్రిల్ 03,(ప్రజాజ్యోతి)**



యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి నిరుద్యోగులు దరఖాస్తూ చేసుకోవాలని మూడుచింతలపల్లి మండల ఎంపీడీఓ గీతారెడ్డి%ఎ%ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, ఈబీసీ/ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కలిపించనున్నట్లు ఆమె తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 14వ తేదీ 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు జాగ్రత్తగా పరిశీలించి తమ అర్హతకు అనుగుణంగా పథకాన్ని ఎంచుకోవాలన్నారు. ఈ పథకానికి గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21-55 సంవత్సరాలు, వ్యవసాయ సంబంధిత పథకాలకు 21-60 సంవత్సరాలు వయస్సు పరిమితిగా ఉండగా, ఒక రేషన్ కార్డు కలిగిన కుటుంబంలో ఒక్కరికి మాత్రమే దరఖాస్తు చేసే అర్హత ఉంటుందని తెలిపారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం,కుల ధృవీకరణ పత్రం, పాన్ కార్డు,పాస్పోర్ట్ సైజు ఫోటో, వ్యవసాయ సంబంధిత పథకాల కోసం పట్టా పాసు పుస్తకం, దివ్యాంగుల కోసం సదరం, దరఖాస్తుదారుని మొబైల్ నంబర్ వంటి అవసరమైన ధృవపత్రాలు ఉండాలని సూచించారు. స్వయం ఉపాధికి ప్రభుత్వ రాయితీతో పాటు బ్యాంకు రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు. యూనిట్ ధర 50వేల రూపాయల లోపు ఉంటే 100 శాతం రాయితీ, రూ. 50 వేల ఒక్క రూపాయి,1లక్ష రూపాయల వరకు 90% రాయితీ, 10% బ్యాంకు రుణం,1 లక్ష నుండి 2లక్షల రూపాయల వరకు 80 శాతం, రాయితీ, 20 శాతం బ్యాంకు రుణం, 2 లక్షల నుండి 4 లక్షల రూపాయల వరకు 70శాతం రాయితీ, 30శాతం బ్యాంకు రుణం లభిస్తుందని తెలిపారు. దరఖాస్తును ఓబిఎంఎంఎస్ పోర్టల్ నుంచి డౌన్లోడ్ చేసుకుని నమోదు చేసుకోవాలన్నారు. అవసరమైన ధృవపత్రాలతో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాలన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**శామీర్ పేట్, ఏప్రిల్ 03,(ప్రజాజ్యోతి)**

పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో మెడిసిటీ ఘనపూర్, గ్రేస్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గురువారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచ్ జాం రవి, మాజీ ఉప సర్పంచ్ వంగ వెంకటరమణ రెడ్డి, లు ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు ఉచితంగా బీపి,షుగర్, స్క్రినింగ్, కంటి పరీక్షలు,గడ్డలు, గర్భ సంచికి సంబందించిన సమస్యలు,కుటుంబ నియంత్రణ, ఆపరేషన్ లు చర్మ సమస్యలకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో, ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి గౌడ్,నాయకులు లక్ష్మారెడ్డి, భూపాల్ రెడ్డి,సదారెడ్డి, నర్సింలు,రాజేంద్రప్రసాద్ గౌడ్,చెక్కల నర్సింలు,గణేష్ గుప్తా,శ్రీశైలం, బాబుదొర,నారంరెడ్డి, డాక్టర్ లు పాల్గొన్నారు.

# పోలీసు బలగాలతో గ్రీన్ ఫార్మాసిటీ భూముల స్వాధీనం





- ఉద్రిక్త పరిస్థితుల నడుమ భూసేకరణ హద్దురాళ్లు
- కోర్టు స్టేలో ఉన్న భూములు ఎలా సేకరిస్తారన్న రైతులు
- టీజీఐఐసి భూముల్నే సేకరిస్తున్నామన్న అధికారులు
- రైతులకు, అధికారులకు మధ్య వాగ్వాదం, తోపులాట
- రైతులకు అండగా నిలిచిన మాజీ సర్పంచ్ భాష అరెస్టు
- కోర్టు ఆర్థర్ ను అగౌరవపరిచిన అధికార యంత్రాంగం
- పచ్చటి పంట పొలాల్లో జెసిబిలు, బుల్డోజర్ల మోతలు

**యాచారం, మార్చి 03 (ప్రజాజ్యోతి):**

కోర్టు స్టే ఆర్డర్ ఉన్న భూముల్లో ఫార్మాసిటీ కోసం హద్దురాళ్ళు పాతడానికి వీలు లేదంటూ రైతులు ఒక్కసారిగా పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడంతో పాటు తమ భూములను ఇచ్చేది లేదంటూ రైతులు తెగేసి చెప్పారు. డీసీపీ సునీతా రెడ్డి, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ రాజు తోపాటు మరో ఇద్దరు ఏసీపీ లు 8 మంది సీఐలు, 300 మంది భారీ పోలీసు బలగాల మోహరింపుతో ఆర్డీవో అనంత రెడ్డి, తహసీల్దార్ అయ్యప్ప ఇతర రెవెన్యూ అధికార యంత్రాంగం మేడిపల్లిలో గ్రీన్ ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములకు హద్దురాళ్ళు పాతడంతోపాటు ఫెన్సింగ్ వేశారు. ఫార్మాసిటీకి మేడిపల్లి శివారు భాగం కావడంతో మేడిపల్లిలోని వాటర్ ట్యాంక్ నుండి తూర్పు దిశగా ఉన్న పలువురు రైతుల భూములు సర్వే చేశారు. టీజీఐఐసీకి చెందిన భూములను మాత్రమే సర్వే చేసి హద్దురాళ్ళు పాతుతున్నారని కోర్టు ఆర్డర్ పరిధిలో ఉన్న భూముల జోలికి వెళ్లడం లేదని రెవెన్యూ అధికార యంత్రాంగం పేర్కొన్నారు. కోర్టు స్టే ఆర్డర్ ఉండగా సర్వే ఎలా నిర్వహిస్తారని రైతులు అధికారులను అడ్డుకొని నిలదీయడంతో పోలీసులకు, అధికారులకు, రైతులకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాటతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దాదాపు 2,500 ఎకరాలకు గాను భూసేకరణ చెయ్యొద్దని హైకోర్టు స్టే ఇచ్చిందని ఆర్డర్ ను గౌరవించకుండా అధికారులు పోలీసు బలగాలను మోహరింపజేసి భూముల్ని సేకరించడాన్ని రైతాంగం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. పరిహారం చెల్లించిన భూముల్ని తీసుకుంటే ఏ అభ్యంతరం లేదని అంటూనే భూములు కోల్పోయిన రైతులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు వాటి ఊసే లేదన్నారు. పైపెచ్చు ఇళ్ల స్థలాల కోసం ఇచ్చిన భూముల్లో ఇంతవరకు పొజిషన్ హక్కులు కూడా చూపలేదన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాకే భూముల్లో అడుగుపెట్టాలని అధికారుల్ని రైతులు నిలదీశారు. ఫార్మాసిటీ కోసం రైతుల భూముల్ని ఎలా సేకరిస్తారని మాజీ సర్పంచులు భాష, శ్రీనివాస్ రెడ్డి ఇతరులు అధికారుల్ని అడ్డుకొని రైతులకు అండగా నిలిచారు. భూములు తాము ఇవ్వలేదని కోర్టులో కేసు నడుస్తుందని తమ భూముల్లో నుంచి బయటికెళ్లి మరో చోట పనులు నిర్వహించుకోవాలని డిమాండ్ చేస్తూనే పనులు నిలిపివేయాలని అన్నారు. కోర్టు ఆర్డర్ కాపీలను ఆర్డీవో, తహసిల్దార్ కు రైతులు అందజేసి స్టే ఆర్డర్ పై స్పందించాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులకు అండగా నిలిచిన భాష ఇతరుల్ని పోలీసులు అరెస్టు చేశారు. భూముల్లో ఎలాంటి పనులు చేయవద్దని హైకోర్టు ఆదేశించిందని ఆర్డర్ కాపీని ఏసీపికి, ఆర్డీవోకు ఫార్మాసిటీ వ్యతిరేక కమిటీ నాయకులు కే గణేష్ ఆధ్వర్యంలో అందజేశారు. కోర్టు ఆర్డర్ ఉండగా భూసేకరణ చట్ట వ్యతిరేకమంటూనే పనులు నిలిపివేయాలని రైతులంతా పెద్ద ఎత్తున నినదించారు. రైతులకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఉద్యమించక తప్పదని ఫార్మాసిటీ వ్యతిరేక కమిటీ నాయకులు పేర్కొన్నారు.

# దొడ్డి కొమురయ్య సేవలు చిరస్మరణీయం





**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):**

తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య విరోచిత పోరాటం చేశారని ఆయన సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో జయంతి వేడుకలకు హాజరై ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమంలో దొడ్డి కొమురయ్య కీలకపాత్ర పోషించారని ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రజలను చైతన్యం చేశారని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# దొడ్డి కోమరయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

**- బిఆర్ఎస్ యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**

**చేవెళ్ల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):**

దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని బిఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతి కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలకు యువనేత బిఅర్ఎస్ పార్టీ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి దేశమోల్ల ఆంజనేయులు స్థానిక నేతలతో కలిసి కొమురయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి కోసం, భుక్తి,కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.కొమురయ్య జయంతిని గత



ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన అధ్యక్షుడు వంగా శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి , శేఖర్ రెడ్డి, శివరెడ్డి, గోనే కరుణాకర్ రెడ్డి, కర్నె శివప్రసాద్, ఎల్లన్న, రామా గౌడ్, బ్యాగరి నర్సింలు, కసిరే వెంకటేష్, ప్రభాకర్, తోట చంద్రశేఖర్, బ్యాగరి సుదర్శన్, చందు, ఉపేందర్ రెడ్డి, రవి ,ఆసిఫ్ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ (ప్రజాజ్యోతి )ఏప్రిల్ 03**



ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతో మోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో రెడ్కో జిల్లా మేనేజర్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, ఎల్ డి ఎం నరసింహమూర్తి, ఎస్ సి ట్రాన్స్కో శంకర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం-మోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ కోసం జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు-చేయబడిందన్నారు పీఎం ఎస్ జీ క్రింద మార్గదర్శకాలలో వివరించిన విధంగా, మోడల్ సోలార్ విలేజ్ కాంపోనెంట్‌ను సజావుగా అమలు చేయడానికి జిల్లా స్థాయి కమిటీ చర్చించి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 5,000 మంది పాపులేషన్ ఉన్న గ్రామపంచాయతీని గుర్తించి, ఆ గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ పవర్ ఏర్పాటు చేయడంతో పాటు, వీధిలైట్లు కూడా సోలార్ తో వెలిగే విధంగా చూడటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు.

ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన అనేది భారతదేశంలోని గృహాలకు ఉచిత విద్యుత్తును అందించడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వ పథకం . ఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 15, 2024 న ప్రారంభించారు. ఈ పథకం కింద, గృహాలకు వారి పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీని అందిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బీజాపూర్ రోడ్డు పనులు ప్రారంభించాలి

**- బిఆర్ఎస్ యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**



**చేవెళ్ల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):**

హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి పనులు వెంటనే ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్లను తొలగించి భూములను వేలం వేసేందుకు పనులు కొనసాగిస్తున్నారని అదేవిధంగా హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి పక్కన ఉన్న చెట్లను తొలగించేందుకు ఎందుకు వెనకంజ వేస్తున్నారని ప్రశ్నించారు. దీనికి అడ్డురాన్ని పర్యావరణ అనుమతులు రోడ్డు విస్తరణకు ఎందుకు వస్తున్నాయని అన్నారు. వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి ఈ ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ళ ప్రభాకర్, నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శివ ప్రసాద్, నాయకులు గోనె కరుణాకర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.ద

# శ్రీఆంజనేయ స్వామి దేవాలయానికి నిధులు మంజూరు

**-నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**

**-ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**



**యాచారం, మార్చి 03 (ప్రజాజ్యోతి):**

దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశారు. మండల పరిధిలోని మల్కీజుగూడలో ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే. అడగగానే దేవాలయ నిర్మాణానికి సీసీ రోడ్డుకు గాను 5 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గురువారం దేవాలయానికి సిసి రోడ్డు నిర్మించినట్లు పేర్కొన్నారు. దీంతో నిధుల మంజూరు పట్ల గ్రామస్తులు తమ హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌరరం వెంకట్ రెడ్డి, కొలం యాదగిరి రెడ్డి, చీర శేఖర్, బ్రాహ్మగారి యాదయ్య, పల్లపు నరేష్, బెల్లి లింగయ్య, దేరంగుల పాండు, బోడ ముత్యాలు, బోడ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యకై పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి

- ఎంఈఓ పాండురంగారెడ్డి
- బడిబాట సంసిద్ధత కరపత్రాలు ఆవిష్కరణ



**యాచారం, మార్చి 03 (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన గుణాత్మక విద్య విద్యార్థులకు అందుతుందని ఎంఈఓ పాండురంగారెడ్డి అన్నారు. గురువారం మంథన్ గౌరెల్లిలో ప్రాథమికోన్నత పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను బడిబాట సంసిద్ధత కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడారు. బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించడం కోసం బడిబాట సంసిద్ధత కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ బడుల్లో మెరుగైన నాణ్యమైన వసతుల్ని అందిస్తున్నారని ఈ క్రమంలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలన్నారు. చదువుకునే రోజులు పోయి చదువుకొనే రోజులు వచ్చాయని ధరలు ఆకాశాన్ని అంటుతున్న క్రమంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు రెక్కాడితే డొక్కాడని నిరుపేదల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాల మోజులో పడి పిల్లల ఫీజుల కొరకు వేల రూపాయలు అప్పులు చేస్తున్నారని అన్నారు. 'ప్రైవేటు బడులు వద్దు - ప్రభుత్వ బడులు ముద్దు' అంటూ పిల్లల బంగారు భవిష్యత్తుకై పిల్లల్ని ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని అన్నారు. హెచ్ఎం కిరణ్, పాఠశాల సముదాయ ఉపాధ్యాయురాలు శోభా దేవి, మాజీ సర్పంచ్ సభావత్ విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ తావునాయక్, సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్, టీచర్లు విజయలక్ష్మి, కృష్ణ ఇతరులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేద్దాం

- బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి
- బిజెపి ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**చేవెళ్ల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):**



దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి బిజెపి నాయకులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వైద్యులు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్









**గద్వాల ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణను సమర్థంగా మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు.గురువారం గద్వాల్ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు పురుషుల,మహిళల వార్డులు, ఐసీయూ,పిల్లల విభాగం, రేడియాలజీ ల్యాబ్,అత్యవసర చికిత్స విభాగం,ఫిజియోథెరపీ కేంద్రం,ఆసుపత్రి పరిసరాలు తదితర విభాగాలను సందర్శించి,అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వైద్యులు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.యు.డి.ఐ.డి సదరం క్యాంప్ కోసం స్థలాన్ని పరిశీలించి,నిర్మాణ ఖర్చు, అంచనా వ్యయం,అవసరమైన పరికరాల వివరాలు తెలుసుకున్నారు.లేఅవుట్ మ్యాప్, అప్లికేషన్ వివరాలను సమీక్షించి,21 వైకల్యాల ప్రామాణిక పరికరాల జాబితా,సివిల్ మౌలిక సదుపాయాల వివరాలతో నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. రేడియాలజీ ల్యాబ్‌లోని సీటీ స్కాన్, ఎక్స్-రే,మ్యామోగ్రఫీ,ఈసీజీ,2డి ఎకో, ఫిజియోథెరపీ తదితర విభాగాలను పరిశీలించి,మెషీన్ల పని తీరు,అందుబాటులో ఉన్న సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా సీటీ స్కాన్ యంత్రాన్ని తక్షణమే ప్రారంభించేందుకు అవసరమైన సాంకేతిక,మౌలిక వనరులు సమకూర్చాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ద్వారా మ్యామోగ్రఫీ వంటి సేవలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.డాక్టర్ల హాజరు ఖచ్చితంగా సమయానికి ఉండాలని,ప్రతి నెలా డాక్టర్ల హాజరు వివరాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఆసుపత్రిలో అవసరమైన వైద్య సిబ్బందిని నియమించాలన్నారు. క్యాసువాలిటీ వార్డు లోని అవుట్ పేషెంట్,రిఫరల్ రిజిస్టర్లు పరిశీలించి,రోగులకు ఆసుపత్రిలోనే అన్ని సేవలు అందేలా,ఇతరత్రా ప్రాంతాలకు రిఫరల్స్ తగ్గించేలా చూడాలని వైద్య అధికారులకు ఆదేశించారు.ఆసుపత్రి ఆవరణలో రోగులు,తమ కుటుంబ సభ్యులు సౌకర్యవంతంగా కూర్చునేందుకు తగిన బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు పార్కింగ్ షెడ్ ఏర్పాటు చేసి,వాహనాలను క్రమబద్ధంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆసుపత్రిలో అవసరమైన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డి.యం.హెచ్.ఓ సిద్దప్ప ,హాస్పిటల్ సూపరింటెండెంట్ ఇందిర,టీ.ఎస్.యం.ఐ.డి.సి ఈ.ఈ జైపాల్ రెడ్డి,ఏడీఏ రమేశ్ బాబు,వైద్యులు,హాస్పిటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం

-కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**నర్వ ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి :-**





అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని జరుగుతుందని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.గురువారం నర్వ మండల కేంద్రం 4వ చౌకధర దుకాణంలో ఉచిత సన్న బియ్యం పంపిణీని ప్రారంభించి పార్వతమ్మ అనే మహిళకు 18 కిలోల సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారుల వినియోగించుకో వాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట లో మొదటగా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రజల అందరి ఆరోగ్యం కోసం ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు.నారాయణపేట జిల్లాలో మక్తల్,కొడంగల్ నియోజక వర్గాలలో ఈ నెల 2న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.గురువారం నర్వ మండల కేంద్రం లో ప్రారంభించడం జరిగిందన్నారు.జిల్లాలో డైనమిక్ రిజిస్టర్ ఆధారంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.నర్వ మండలంలో మొత్తం 18 రేషన్ దుకాణాలు ఉన్నాయి.ఇప్పటికీ 12 రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా చేయడం జరిగిందని, మిగతా 6 దుకాణాలకు శుక్రవారం వరకు బియ్యం సరఫరా చేస్తామని తహసిల్దార్ మల్లారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,ఎస్ ఐ కుర్మయ్య, ఎంపిఓ రాఘవేందర్,రేషన్ దుకాణం డీలర్ జలంధర్, ఇతర నాయకులు చెన్నయ్య సాగర్,కృష్ణా రెడ్డి,శరన్, శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి,వి వెంకటేశ్వర్ రావు,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న మిషన్ లో పడి 6 సంవత్సరాల బాలుడు మృతి



గద్వాల ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం,నీలిపల్లి గ్రామంలో పొలం దగ్గర మొక్కజొన్న మిషన్ లో పడి ఆరు సంవత్సరాల బాలుడు జీవన్ మృతి చెందాడు.మొక్కజొన్న పొలం దగ్గర మొక్క జొన్నలు కోస్తుండగా మిషన్ వెనకనుంచి వచ్చిన బాలుడు మొక్కజొన్న మిషన్ లో పడడంతో తల మొండెం వేరువేరుగా ముక్కలు ముక్కలు అయి మృతి చెందాడు.గ్రామానికి చెందిన రాజు దంపతులకు కుమారుడు,కూతురు ఉన్నారు.కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతం.ఫిర్యాదుదారుడు హరిజన్ రాజు ఫిర్యాదు మేరకు హార్వెస్టర్ డ్రైవర్ పై పోలీసులు కేసు నమోదు చేసి,కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సన్న బియ్యం పంపిణీ



మల్ధకల్/గద్వాల ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం మల్దకల్ మండల కేంద్రంలోని రేషన్ షాప్ లో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి,మాజీ ఎంపీపీ రాజారెడ్డి,ఎమ్మార్వో సాహిదా బేగం ప్రారంభించారు.సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్, ఆర్ ఐ కరీం,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు బైక్ లో పెట్టిన నగదు చోరీ

**-బ్యాంకు నుంచి విత్ డ్రా చేసిన లక్ష 50 వేల రూపాయలను అపహరించిన గుర్తు తెలియని వ్యక్తి**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):

బ్యాంకు సంబంధించిన పేపర్లు జిరాక్స్ చేసు కొచ్చే లోపు బైకులో ఉంచిన లక్షల 50 వేల నగదు గుర్తు తెలియని వ్యక్తి అపహరించిన సంఘటన గురువారం సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో సంగంబండ రోడ్ లో ఎస్బిఐ దగ్గర చోటు చేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలం నేరడగం గ్రామానికి చెందిన శంకరోళ్ల నాగప్ప అనే వ్యక్తి గురువారం మధ్యాహ్నం ఎస్బిఐ బ్యాంకు నుండి లక్షన్నర రూపాయలను డ్రా చేసుకొని బైక్ కవర్లో 1,50,000 రూపాయలను పెట్టి పక్కనే ఉన్న జిరాక్స్ సెంటర్లు బ్యాంకుకు సంబంధించిన కొన్ని పేపర్లను జిరాక్స్ చేసుకునేందుకు వెళ్లగా అప్పటికే నాగప్పను ఫాలో చేసిన వీపుకు బ్యాగు తగలించుకోని తలపై టోపి ధరించిన ఎవరో గుర్తు తెలియని వ్యక్తి బైక్ కవర్లో ఉన్న 1,50,000 రూపాయలను తీసుకొని అక్కడి నుండి పరారయ్యాడు.




జిరాక్స్ కోసమని వెళ్లిన నాగప్ప తిరిగి వచ్చి బ్యాగులో ఉన్న డబ్బులను చూసుకోగా డబ్బు కనిపించకపోవడంతో నాగప్ప ఆందోళనకు గురయ్యాడు. చుట్టుపక్కల వెతికిన లాభం లేకపోవడంతో నాగప్ప పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ప్రత్యేక పోలీసు బృందం రంగంలోకి దిగి చుట్టుపక్కల ఉన్న సి సి ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ

**-అంగన్వాడీ కేంద్రాన్ని వేరే దగ్గరకు మార్చాలి.**

**-కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

నర్వ ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి :-



నర్వ మండలం పరిధిలోని పాతర్ చేడ్ గ్రామం లోని 3వ అంగన్ వాడీ కేంద్రాన్ని గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు,ఆట పరికరాలు అందుబాటులో ఉన్నాయా?లేదా అని టీచర్ ను అడిగి తెలుసుకున్నారు.కేంద్రంలోని చిన్నారుల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు.అంగన్వాడి కేంద్రం రెండు ఇరుకైన గదులలో నడుపుతుండడం పట్ల టీచర్ పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.వీలైనంత త్వరగా విశాల మైన గదులు ఉన్న చోటికి కేంద్రాన్ని మార్చాలని స్థానిక ఎంపిడీవో శ్రీనివాస్ ను ఆదేశించారు.అనంతరం మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల గురించి ఆరా తీశారు.

## ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి కృతజ్ఞతలు

నర్వ ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి :-



నర్వ మండల కేంద్రంలోని అంబేద్కర్ కళాభవనానికి ప్రహరీ గోడ నిర్మాణం,తదితర అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ని కోరినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు శరణప్ప, అంబేద్కర్ సంఘం నాయకులు కురుమూర్తి తెలిపారు.కోరిన వెంటనే ఎమ్మెల్యే స్పందించి కాంపౌండ్ నిర్మాణానికి,అభివృద్ధి పనులకు కొలతలు చేసి నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.గురువారం పంచాయతీరాజ్ డి ఈ,ఏ ఈ లు అంబేద్కర్ భవనం కాంపౌండ్ వాల్, డెవలప్మెంట్ కోసం కొలతలు తీసుకుని పోవడం జరిగింది.కోరిన వెంటనే స్పందించి నివేదికలు పంపించడం పట్ల ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కట్ట నరసింహులు,కట్ట రాములు,డాక్టర్ శంకర్,సాయన్న,ఆనంద్,పెద్ద మారెన్న,శ్రీనివాసులు, మెకానిక్ రాము తదితరులు పాల్గొన్నారు

## తొమ్మిదిదేళ్ల బాలిక మిస్సింగ్

**-24 గంటల్లో ఛేదించిన ఘట్కేసర్ పోలీసులు**



ఘట్కేసర్, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :

బాలిక తప్పిపోయిన కేసును 24 గంటల్లోనే పోలీసులు చేదించారు. వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలో నివాసం ఉంటున్న గుంజ సరస్వతి తన కూతురు ధనశ్రీ(9) ఉదయం 11 గంటల నుండి కనబడట్లేదని ఫిర్యాదు ఇచ్చింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన ఘట్కేసర్ పోలీసులు తప్పిపోయిన బాలిక ఆచూకీ 24 గంటలలో కనిపెట్టి హన్మకొండ నుండి బాలికను ఘట్కేసర్ పొలీస్ స్టేషన్ కి క్షేమంగా తీసుకొచ్చారు. తరువాత బాలికని విచారించగా తాను ఆడుకోవడానికి చుట్టుపక్కల ఎవరు పిల్లలు లేనందున ఇంతకుముందు నివాసం ఉన్న హన్మకొండ పట్టణానికి వెళ్లానని పోలీసులకు తెలిపింది. పోలీసుల విచారణ అనంతరం తనకి చదువుకోవడానికి ఆసక్తి ఉన్నదని తెలపగా, అదే విషయం బాలిక తల్లికి తెలియజేసిన అనంతరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారికి సమాచారం అందించి అల్వాల్ లోని సఖి సెంటర్ కు గురువారం నాడు అప్పగించమని సిఐ పరుశురాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలిక ఆచూకీ కోసం ఘట్కేసర్ పోలీసులకు సహకరించిన రాచకొండ ఐటీ సెల్ సిబ్బందికి, మీడియాకు, ఘట్కేసర్ యువతకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## ఢిల్లీలో ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి

**- బిసి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి కార్యక్రమం**

**- నివాళులు అర్పించిన బిసి నాయకులు శ్యామ్ కురుమ మరియు మహేష్ కురుమ**



మొయినాబాద్ ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి )

ఢిల్లీ కేంద్రంగా బిసి సంఘం అద్వర్యంలో తెలంగాణ భవన్ లో తెలంగాణ బిసి సంఘం జాతీయ యువజన అధ్యక్షుడు శ్యామ్ కురుమ । మరియు బిసి సంఘం రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ కురుమ తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్బంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నేటి యువత కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరు దొడ్డి కొమరయ్య ను ఆదర్శనంగా తీసుకోవాలి అని అన్యాయం ఎక్కడ జరిగిన ప్రశ్నించే తత్వం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి జిల్లా మరియు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.


## సీతారామ కళ్యాణ మహోత్సవానికి బాసు హనుమంతు నాయుడు కి ఆహ్వానించిన



గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 03:
జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈనెల 6వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా నది అగ్రహారంలోని ఆవదూత రామాలయ దేవస్థానం నందు నిర్వహించే సీతారామ కళ్యాణ మహోత్సవానికి గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు బాసు హనుమంతు నాయుడు కి ఆవదూత రామాలయ దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యుడు మరియు గ్రామ ప్రజలు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.

## పేద ప్రజలకు కడుపు నింకెందుకే సన్న బియ్యం పంపిణీ

-పేద ప్రజలు కలలుగన్న కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 03:
అలంపూర్ నియోజకవర్గ ఇటిక్యాల మండలంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు పలు గ్రామాలలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో నిరుపేద ప్రజలకు కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది, మరియు ఇందిరమ్మ నమూనా ఇంటి భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇటిక్యాల మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రుక్మధ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామచంద్రారెడ్డి, ఇటిక్యాల మండల సర్పంచుల అధ్యక్షుడు సతర్ల జై చంద్రారెడ్డి, ఇటిక్యాల మాజీ ఉపసర్పంచ్ శాంతి, పెద్ద దిన్నె సోమిరెడ్డి, కొత్త దేవరపల్లి రాజకుమార్, మునగాల అశోక్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఉత్సవకమిటీ ఏర్పాటు కమిటీ అధ్యక్షునిగా గంజిపేట పరుశురాం ఎన్నిక

గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 03:



ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతి వేడుకల సందర్భంగా మహనీయుల జయంతి వేడుకలు కార్యక్రమాలు నిర్వహించుట గురించి గద్వాల్ జిల్లా షెడ్యూల్ కులాల జిల్లా అధికారి సరోజ, మల్లికార్జున్, జిల్లా కుల సంఘాల, దళిత జర్నలిస్టు ఫోరం, నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గంజిపేట పరుశురాంను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకులు మాల శ్రీనివాస్, దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపకుడు జాన్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా జనరల్ సెక్రెటరీ బి ఆర్ ఇమానియన్, యూత్ కాంగ్రెస్ మాజీ తాలూకా అధ్యక్షులు రాజేంద్ర , యూత్ కాంగ్రెస్ గద్వాల్ తాలూకా వైస్ ప్రెసిడెంట్ గంజిపేట వంశీ, రమేష్ ,శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు పాటించాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్







నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్03:
రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో వరి ధాన్యం (సన్న రకం) కొనుగోలుకు సంబంధించి క్వింటాకు రూ.500 బోనస్ ప్రకటించిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. అయితే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, సన్నాలకు బదులు దొడ్డు రకం వడ్లను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ -సంస్థ ఆధ్వర్యంలో రబీ 2024-25 కు గాను వరి ధాన్యం కొనుగోలు పై గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపుదారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వరి ధాన్యం కొనుగోళ్ల అంశాన్ని సంబంధిత శాఖల అధికారులంతా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా రైతాంగానికి లబ్ధి చేకూర్చాలని ఆమె సూచించారు. కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో, రూల్స్, గైడ్ లైన్స్ ను అందరూ అమలు చేయాలన్నారు. ఇది సీఎం జిల్లా అని, అధికారులంతా సమన్వయంతో పని చేసి కొనుగోళ్లలో నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సన్న రకం వడ్లు దొడ్డు రకం వడ్లు వేర్వేరు కౌంటర్లలో కొనుగోలు చేసి, వేరు వేరు రిజిస్టర్ లలో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం కొన్ని కోట్ల నిధులను కేటాయించి రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తోందని, ఈ విషయంలో అధికారులు చాలా జాగ్రత్తగా పనిచేయాలని ఆదేశించారు. వెంటనే జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన ఫ్లెక్సీలు, తేమను కొలిచే యంత్రాలు, రిజిస్టర్లు, ముఖ్యంగా ట్యాబ్ లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు ఎలా తీసుకురావాలో వ్యవసాయ శాఖ అధికారులు చూసుకుంటారని, కేంద్రంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా గ్రేడ్ లైన్స్ ప్రకారం వడ్లను కొనుగోలు చేయాలని ఆమె పునరుద్ఘాటించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి చాలా సమస్యలు ఉంటాయని, కానీ వాటన్నింటినీ సమన్వయంతో పరిష్కరించుకుంటూ జిల్లా రైతాంగానికి మనం మేలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గత సంవత్సరం ట్రాన్స్ పోర్ట్ పరంగా సమస్యలు ఎదురైనట్లు తన దృష్టికి వచ్చిందని, ఈసారి అలాంటి సమస్యలు ఏమి లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అలా కాకుండా కొనుగోళ్ల ప్రక్రియలో రైతులు ఇబ్బందులు పడితే మనం ఫెయిల్ అయినట్లే అని అన్నారు. కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు తనిఖీ చేసినా నిబంధనల అమలు కనిపించాలన్నారు. జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులకు ఆమె సూచించారు. మన జిల్లా రైతులకే మనం మేలు చేయాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో తమ పాన్ గల్ మండలంలోనే అత్యధికంగా వరి సాగు అవుతుందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని అనేక పథకాలు అమలు చేస్తుందని, 500 బోనస్ ను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలలో రెండు బ్యానర్లు ఏర్పాటు చేసి, సన్న దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేయాలన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకు వస్తే తేమశాతం పరిశీలించిన తర్వాత నిర్వాహకులు గన్ని బ్యాగులను ఇస్తారని, అక్కడే తూకాలు చేయిస్తారని చెప్పారు. కేంద్రాలలో 500 బస్తాలు నిల్వ కాగానే లారీలను తెప్పించుకొని ఆ బస్తాలను లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. అవగాహన సదస్సులో అర్థం కాని విషయాలు ఏమైనా ఉంటే మళ్లీ శాఖ పరంగా కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, ఆర్డీవో మేఘా గాంధీ, డిఆర్డిఓ మొగులప్ప తమ తమ శాఖలకు సంబంధించిన విషయాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్టిఓ రామచందర్ నాయక్, డి సి ఓ శంకరా చారి, డిఎమ్ఓ బాలామణి, స్థానిక మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, దామర గిద్ద విండో చైర్మన్ పుట్టి ఈదప్ప, అన్ని మండలాల సింగిల్ విండో అధ్యక్షులు, ఐకెపి అధికారులు, ఏవోలు, ఏఈఓ లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో వ్యక్తి మృతి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 03:
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం చంద్రశేఖర్ నగర్ గ్రామంలో పాడి రైతు వెంకటేష్ 42 మృతి పశువులను మేపడానికి తీసుకువెళ్లగా గురువారం మధ్యాహ్నం 2 గంటల లేదా3 గంటల సమయంలో అకాల ఉరుములు మెరుపులతో వర్షం రాగా పిడుగు పాటుకు రైతు మృతి చెందినట్టు కుటుంబీకులు గ్రామస్తులు తెలిపారు.



# సన్న బియ్యం పథకం అమలుకు ప్రజలు భాగస్వామ్యం కావాలి











**-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం విజయవంతంగా అమలు కావడానికి ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి,తెలకపల్లి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి,పెద్దపల్లి, తాడూరు మండల కేంద్రంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆర్థిక భారాన్ని తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకే ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని,రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతోపాటు పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని,ఈ పథకం ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని అన్నారు.లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలు అవ్వాలని,బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ పథకం విజయవంతంగా అమలు కావడానికి ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు,ప్రజాప్రతినిధులు,ఆర్డిఓ,మండల నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు లేని కుటుంబాలకు త్వరలో కొత్త రేషన్ కార్డులు





**-మార్పులు చేర్పులకు కూడా అవకాశం**
**-పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు**
**-అందోలులో సన్న బియ్యం పంపిణీనీ ప్రారంభించిన సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**అందోలు, ఏప్రిల్03, (ప్రజాజ్యోతి):**

రేషన్ కార్డులు లేని కుటుంబాలకు త్వరలో కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన సందర్భంగా మంత్రి దామోదర అన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా ఆందోల్-జోగిపేట కేంద్రంలోని మార్కెట్ గంజ్ లో గురువారం ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యం ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ.. ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్లను, ఇండ్ల స్థలాలను అందజేస్తామన్నారు. ఆహార భద్రత కార్డులోని ప్రతి ఒక్క కుటుంబ సభ్యులకి ఆరు కిలోల చొప్పున, అంత్యోదయ కార్డు ఒక్కంటికి 35 కిలోలు చొప్పున, అన్నపూర్ణ కార్డు ఒక్కంటికి 10 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులందరికి నాణ్యమైన బియ్యాన్ని అందజేస్తున్నామన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ మాధురి, ఆర్డీవో పాండు, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, అంబదాసు, నియోజకవర్గ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నేడు పదవి విరమణ సమావేశం

**నర్వ ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి :**

నర్వ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న సూపరిటెండెంట్ రామచంద్ర రావు పదవి విరమణ పొందడం జరిగింది.ఈ సందర్భంగా శుక్రవారం నర్వ మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయం లో ఉదయం 10:30 గంటలకు పదవి విరమణ వీడ్కోలు సమావేశము నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ టి శ్రీనివాసులు తెలిపారు. కనుక మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు,కార్యాలయ సిబ్బంది, పత్రిక మిత్రులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

# పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి





**నాగర్ కర్నూల్, ఎప్రేల్ 03ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలంలో పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.మండల పరిధిలోని కుంట్లకుంట గ్రామానికి చెందిన సుంకరి సైదమ్మ (35) ఈదమ్మ (55) వేరుశనగ పొలం లో కూలి కోసం వెళ్ళగా పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందగా,మరో మహిళా సుంకరి లక్ష్మమ్మ గాయపడగా ఆమెను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# రామాలయం నిర్మాణం కోసం విరాళాల సేకరణ





**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

పెద్ద శంకరంపేట లోని రామాలయం పునర్నిర్మాణం కోసం పెద్ద శంకరంపేటలోని పలు పురవీధులలో ఆలయ కమిటీ బాధ్యులు గురువారం విరారాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.. ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట లోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఆలయ పునర్నిర్మాణం ఆహ్వాన పత్రిక అందజేస్తూ గ్రామస్తుల నుండి విరాళాలను సేకరిస్తున్నారు.. పేటలో భవ్యమైన రామ మందిర నిర్మాణం కోసం ప్రతి ఒక్కరి నుండి విరాళాలను సేకరిస్తున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు వివరించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు.. ఆలయ కమిటీ బాధ్యులు జంగం శ్రీనివాస్.. అలుగుల సత్యనారాయణ.( మాజీ సర్పంచ్). మురళీ పంతులు.. కందుకూరి రవీందర్.. ఆర్ఎన్ సంతోష్ కుమార్.. అన్నారం సత్యనారాయణ.. గంగారెడ్డి. రాగం శ్రీనివాస్.. సర్వేశ్వర్ . విట్టల్ రెడ్డి.. డాక్టర్ అనిల్ .సీతారామారావు దేశ్పాండే.. సతీష్ గౌడ్.. శంకరయ్య లక్ష్మణ్ సంతోష్ కుమార్ అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

**-రామంతాపూర్ లో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన..**

**-ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి..**



వెల్దుర్తి-మాసాయిపేట్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 3

మెదక్ జిల్లా మాసాయిపేట మండలం రామంతపూర్ గ్రామం లో గురువారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఎక్కడ అమలు కావడం లేదని అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రోటోకాల్ పాటించడం లేదని ఆమె మండిపడ్డారు. 18 నెలల కాంగ్రెస్ పరిపాలనలో ఏ ఒక్క గ్రామంలో కూడా సరైన అభివృద్ధి చేయలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉత్తమ మున్సిపాలిటీగా నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఎంపిక

**-ప్రాపర్టీ టాక్స్ వసూళ్లో అగ్రగామిగా గుర్తింపు**

**-అవార్డు తీసుకోవడం చాలా ఆనందంగా ఉంది**

**-మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్**




నారాయణఖేడ్:

2023-24 మరియు 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో లక్ష్యాన్ని అధిగమించినందుకు నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఉత్తమ మున్సిపాలిటీగా ఎంపికైంది. గురువారం హైదరాబాద్ లోని కమిషనర్ కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ డైరెక్టర్ శ్రీదేవి (CDMA) చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ జే. జగ్జీవన్ అవార్డును స్వీకరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం వెనుక మున్సిపాలిటీ సిబ్బందికి ఉన్న కృషి ఎంతో ముఖ్యమని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి సమిష్టిగా శ్రమించడంతోనే ఈ ఘనత దక్కిందని, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్తమతను కొనసాగించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# పేదోళ్ళు సన్నబియ్యం తినాలనే లక్ష్యం కాంగ్రెస్ పార్టీది

**-నియోజక వర్గంలో నేటికి వెయ్యికోట్ల రూపాయలతో అభివృద్ధి**

**-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**




మెదక్ ( ప్రజాజ్యోతి), ఏప్రిల్ 2

రేషన్ కార్డున్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని పోస్టాఫీస్ సమీపంలోని రేషన్ దుకాణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఉగాది కానుకగా సన్నబియ్యం పథకాన్ని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా జాయింట్ కలెక్టర్ నగేశ్, ఆర్డీఓ రమాదేవి, మెదక్ ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, ఆర్.ఐ. లక్ష్మణ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదోళ్ళు సన్నబియ్యం తినాలనే ముఖ్య లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వంది అని ఆయ గుర్తుచేశారు. అంతే కాకుండా పేదలకు రేషన్ కార్డులపై దొడ్డ బియ్యం బదులు సన్న బియ్యం ఇస్తామని అన్ని ప్రధాన పార్టీలు ఎన్నో ఏళ్ళగా చెబుతూనే వచ్చాయని ఆయన అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి అని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి 24 లక్షల టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేసిందని ఆయన గుర్తుచేశారు. వాటిని మిల్లింగ్ చేయించి, వచ్చిన బియ్యాన్ని రేషన్ లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా సంవత్సర కాలంలోనే మెదక్ నియోజక వర్గంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, తాజా మాజీ కౌన్సిలర్ లు దాయర రాజలింగం, లక్ష్మీనారాయణ గౌడ్, రాగి అశోక్, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, గోదల సాయి, దుర్గప్రసాద్, సమీ, బొద్దుల క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు లల్లూ, గూడూరి శంకర్, దేవులా, గాడి రమేశ్, నాగరాజు, బట్టి సాయి, అశోక్, ఎం.డి. సూఫి, ముజాంబిల్, మైసన్, అబ్బు, సాదిక్, కొండ శ్రీను, ప్రవీణ్, సుభాష్ చంద్రబోస్, చింతల శ్రీనివాస్, శివరామక్రిష్ణ, గంట రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

**-నిర్బంధాలతో హెచ్ సియూ భూములు లాక్కోలేరు**

**-యువ మోర్చా నాయకుల అరెస్టును ఖండించిన పట్టణ అధ్యక్షులు గోపనపల్లి శివశంకర్**

అందోలు, ఏప్రిల్03, (ప్రజాజ్యోతి):




ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికమని విద్యార్థులను నిర్బంధించడం ద్వారా హెచ్ సియూ భూములు లాక్కోలేరని జోగిపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు గోపనపల్లి శివశంకర్ అన్నారు. హెచ్ సి యు భూములను లాక్కునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా బిజెపి యువమోర్చా పిలుపునివ్వగా ఆ కార్యక్రమానికి వెళ్తున్న ఆందోల్ యువమోర్చా నాయకులు పాపయ్య బృందాన్ని జోగిపేట పిఎస్ లో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జోగిపేట పట్టణ అధ్యక్షులు గోపనపల్లి శివ శంకర్ మాట్లాడుతూ యువమోర్చా నాయకుల ముందస్తు అరెస్ట్ ప్రజాస్వామికం అంటూ ఖండించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరిట హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని అమ్ముకోవడానికి ప్రయత్నిస్తుందని అందుకు వ్యతిరేకంగా పోరాడుతున్న విద్యార్థులను నిర్బంధించడం ద్వారా పని పూర్తవుతుందని ఆశిస్తున్న ప్రభుత్వం ఆలోచన తప్పని అన్నారు. ప్రభుత్వం కబళించాలని చూస్తున్న 400 ఎకరాల్లో ఎన్నో జీవరాశులు తమ మనగడను సాగిస్తున్నాయని, ప్రభుత్వపు ఈ దుశ్చర్య ద్వారా వాటి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని, ఈ ప్రాంతం జీవ వైవిధ్యాన్ని కోల్పోతుందని, తద్వారా ప్రకృతి ప్రకోపాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజా ఉద్యమాలను ప్రభుత్వాలు అణిచివేయలేవని, అందుకు గొప్ప ఉదాహరణ తెలంగాణ ఉద్యమం అని గుర్తు చేశారు. విద్యార్థుల రూపంలో ప్రారంభమైన నిరసన మరో ఉద్యమంగా రూపాంతరం చెందక ముందే ప్రభుత్వం వెనక్కి తగ్గి ప్రాంత జీవవైవిధ్యాన్ని కాపాడాలని కోరారు.

# చెక్కులను పంపిణీ చేయనున్న మంత్రి

**-లబ్ధిదారులు, కార్యకర్తలు తరలి రావాలి**

**-మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్**



కొల్చారం (ప్రజాజ్యోతి ) మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులకు నాయకులకు కార్యకర్త లు శుక్రవారం ఉదయం నర్సాపూర్ లో సాయి పంక్షన్ హాల్ లో జరిగే చెక్కుల పంపిణి కార్యక్రమానికి తరలి రావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ గౌడ్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని సన్నబియ్యాన్ని ఉచితంగా సరపరా చేయాలని మంచి ఆలోచనతోని మరియు కల్యాణ లక్ష్మి చెక్కులను మరియు గ్యాస్ సబ్సిడీ బాండ్ లను.సాయి కృష్ణ పంక్షన్ హాల్ పంపిణి చేస్తున్నందున ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజా నర్సింహా మరియు ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి వస్తున్నారు.కావున మన కొల్చారం మండలానికి సంబంధించిన సుమారుగా 100 మంది లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు అందరు కూడా తగిన సమయంలో రావాలని కోరారు.

# వక్ఫ్ సవరణ చట్టం చారిత్రాత్మకం

-చట్టం ద్వారా భూ యాజమాన్య వివాదాల పరిష్కారం సుగమం

-వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో జవాబుదారీతనం మరియు పారదర్శకత పెరుగుతుంది.

-అందోల్ నియోజకవర్గ భాజపా కన్వీనర్ మఠం చంద్రశేఖర్

అందోలు, ఏప్రిల్03, (ప్రజాజ్యోతి):

వక్ఫ్ సవరణ చట్టం ఓ చారిత్రాత్మక నిర్ణయమని, వక్ఫ్ సవరణ చట్టం ద్వారా భూ యాజమాన్య వివాదాల పరిష్కారం న్యాయబద్ధంగా, కచ్చితంగా జరుగుతుందని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టం పార్లమెంట్లో ఆమోదం పొందిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆందోల్ నియోజకవర్గ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ స్పందిస్తూ వక్ఫ్ సవరణ చట్టం ద్వారా కలిగే మెరుగైన ప్రయోజనాలు భవిష్యత్తులో ప్రజల అనుభవంలోకి వస్తాయని తెలిపారు. ఈ చట్టం అనంతరం వక్ఫ్ ఆస్తుల వివరాలన్నీ ఆన్లైన్లో నమోదు చేయబడతాయని, ఆస్తి నమోదు పూర్తిగా ఆన్లైన్ ద్వారా జరుగుతుందని, ఆస్తుల నిర్వహణలో పారదర్శకత మరియు జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. చట్టపరమైన సవరణ ద్వారా భూ యాజమాన్య హక్కుల విషయంలో స్పష్టత వస్తుంది. కాగ్ ద్వారా నియమితులైన ఆడిటర్లు వక్ఫ్ ఆస్తుల ఆడిట్ నిర్వహిస్తారు. వక్ఫ్ ట్రిబ్యునల్ నిర్ణయానికి వ్యతిరేకంగా హైకోర్టులో అపీల్ చేయవచ్చు. కలెక్టర్ ఆ పైస్థాయి అధికారులు విషయాన్ని పరిశీలిస్తారు. జియో ట్యాగ్ ద్వారా పారదర్శకత పెరుగుతుంది. వక్ఫ్ ఆస్తుల సరైన వినియోగం వలన ఏటా 12 వేల కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఆస్తుల అక్రమ కబ్జా నివారించబడుతుందని, ఇంతటి చారిత్రాత్మకమైన బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా భారతీయ జనతా పార్టీకి భవిష్యత్తులో ప్రజల మద్దతు మరింత లభిస్తుందని, ఈ బిల్లు ఆమోదం ద్వారా జరిగే మేలును యావత్ భారతావని స్వాగతిస్తుందని పేర్కొన్నారు. బిల్లుకు అనుకూలంగా తమ సమ్మతిని ప్రకటించిన ప్రజా ప్రతినిధులకు చంద్రశేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం తప్పనిసరి



-విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి ప్రతిరోజు పరీక్షించాలి

-అలసత్వం వహిస్తే కఠిన చర్యలు: ఆర్డీఓ అశోక్ చక్రవర్తి

నారాయణఖేడ్:

విద్యార్థుల పట్ల ఏ మాత్రం అలసత్వం వహించినా కఠిన చర్యలు తప్పవని నారాయణఖేడ్ ఆర్డీఓ అశోక్ చక్రవర్తి హెచ్చరించారు. గురువారం ఆయన సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి సహపంతి భోజనం చేసిన ఆయన, భోజనం నాణ్యతను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల కోసం భారీగా ఖర్చు చేస్తున్న నేపథ్యంలో, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో ఏ మాత్రం అలసత్వం సహించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారమే భోజనం అందించాల్సిందేనని, లేనిపక్షంలో ప్రిన్సిపాల్పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ప్రతిరోజూ పరిశీలించాలని, వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే దృష్టి సారించాలని సూచించారు. గతంలో ఆరోగ్య సమస్యల కారణంగా విద్యార్థి నిఖిల్ కుమార్ మృతి చెందడం బాధాకరమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రిన్సిపాల్కు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# నీ సన్న బియ్యం సల్లగుండ

-మాకు రేషన్ కార్డే లేదు (మీటింగులో ఓ మహిళ)

- బియ్యం కొనుక్కోని తింటున్నాం బాదనిపియ్యదా (మరో మహిళ)

అందోలు, ఏప్రిల్03 (ప్రజాజ్యోతి):

ఆందోలులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి దామోదర ప్రారంభిస్తుండగా మీటింగ్ లో పాల్గొన్న మహిళల్లో ఒకరు తమకు రేషన్ కార్డులు లేవంటూ స్పందిస్తూ మీ సన్న బియ్యం సల్లగుండా మాకు రేషన్ కార్డు లేదు ఎవరికి ఇస్తారు సన్న బియ్యం అంటూ ప్రశ్నించింది. ఆమెను అనుసరిస్తూ ఆ వెంటనే మరో మహిళ సన్న బియ్యం పంపిణీ పట్ల అసహనాన్ని ప్రకటిస్తూ కూలీనాలీ చేసుకునేటోల్లం. రేషన్ కార్డు లేక బియ్యం కొనుక్కొని తింటున్నాం. కార్డులు ఉన్నోల్లకు సన్నబియ్యం అంటే మాకు బాధనిపియ్యదా.. కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారో చెప్పాలంటూ మంత్రి దామోదరను నిలదీసే ప్రయత్నం చేసింది. అక్కడే ఉన్న పోలీస్ సిబ్బంది అప్రయత్నంగా ఆ మహిళలను వారింపజేసి కార్యక్రమాన్ని సజావుగా సాగేలా చేశారు. ఈ వీడియోలు బయటికి రావడంతో ఈ అవకాశాన్ని ప్రతిపక్ష నాయకులు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని నీరు గార్చేలా 'కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారు అంటూ మంత్రి దామోదరను నిలదీసిన మహిళలు' అంటూ సోషల్ మీడియాలో పోస్టుల వరద పారించే ప్రయత్నం చేశారు.



# సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి

-అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం

-ఆర్డీవో జయ చంద్ర

-తహసిల్దార్ కృష్ణ





వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 3

రాష్ట్ర ప్రభుత్వం ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా, గురువారం మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో ని రేషన్ షాప్ లో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆర్డీవో జయచంద్ర ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందజేస్తుందన్నారు. ఈ సన్న బియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తాసిల్దార్ కృష్ణ, సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

-మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా సన్నబియ్యం పంపిణీ ప్రారంభోత్సవం

-కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,

శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 03:



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బడుగు బలహీనవర్గాల కోసం ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అన్నారు,శివ్వంపేట మండల కేంద్రంలోని తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10:30 నిమిషాలకు నర్సాపూర్ సాయి కృష్ణా గార్డెన్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహ,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ల చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ఉంటుంది అని అలాగే ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రారంభిస్తారని అన్నారు, ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,యువజన సంఘం నాయకులకు,ఎం ఎస్ యు ఐ నాయకులకు భారీ ఎత్తున పాల్గొనాలని వారి సందర్భంగా కోరారు,

# దంచి కొట్టిన వాన

**-అకస్మాత్తుగా ఉరుములు మెరుపులతో కుండపోత వర్షం**
**-చల్లబడిన వాతావరణం ఎండ తీవ్రత నుండి ఉపశమనం**



అందోలు, ఏప్రిల్03, (ప్రజాజ్యోతి): గురువారం ఒక్కసారిగా దంచి కొట్టిన వాన భగభగమంటున్న భానుడి తాపం నుండి ఉపశమనం కలిగించేలా నేలపై చినుకుల స్వారీ చేసింది. గత కొన్ని నెలలుగా వర్షం చినుకైనా నేలరాలని కారణంగా భూతాపం విపరీతంగా పెరిగింది. పెరిగిన ఉష్ణోగ్రతలు తగ్గించాడానికై కరుణించిన వరుణ దేవుడిలా తన రెక్కల మేఘాలను విదిల్చి వర్షం కురిపింపజేశాడు. అకస్మాత్తుగా ఉరుముల మెరుపులతో కూడిన భారీ వాన జల్లు నేలను తడిసి ముద్ద చేసింది. నిన్నటి వరకు బానుడి తాపంతో విలవిల్లాడిన జీవరాసులు ఒక్కసారిగా స్వాంతన చెందాయి. పవర్ కట్లతో మోటార్లు నడవక ఎండిన పొలాల నెర్రెలు ముడుచుకునేలా చేసిందీ వాన. ఎండలు ముదురి భూగర్భ జలాలు తగ్గడంతో ఆగి.. ఆగి.. నీళ్లు పోసే బోర్ల వద్ద వాడి పోతున్న పంట పొలాలకు జీవం పోసిందీ వాన. ఎండల తీవ్రత పెరగడంతో కలతప్పిన అడవుల మోము చిగురించేలా చేసిందీ వాన. వేసవిలో దప్పికను తీర్చుకోవడానికి పశుపక్షాదులు పయనించే కొలను దూరాన్ని తగ్గించిందీ వాన. నిన్నటి వరకు నిప్పుల కొలిమిగా తోచే ఇంటి పై కప్పుల నుంచి జాలువారుతున్న నీటి ధారలు ఎయిర్ కూలర్ లను మరిచింప చేసేలా చేసిందదీ వాన. చిటపట చినుకుల చప్పుల్లు వీనుల విందుగా సాగుతూ మానవాళినంతా పులకరింప చేసిందీ వాన.

## కెసిఆర్ హయాంలోనే దుబ్బాక నియోజకవర్గం సస్యశ్యామలం



**-పిల్ల కాలువలను త్వరగా పూర్తి చేయాలి**
**-ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

రాయపోల్ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి

తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలోనే దుబ్బాక నియోజకవర్గం సస్యశ్యామలం చెందిందని. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పిల్ల కాలువలు కూడా చేపట్టడం లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలంలోని దొమ్మాట.గాజులపల్లి గ్రామాలలో మెయిన్ కెనాల్ కాల్వ ద్వారా రెండు గ్రామాల ప్రజలు సొంత డబ్బులతో పిల్ల కాలువలను జేసీబీ ద్వారా నిర్మించుకొని చెరువులు నింపుకోవడం అభినందనీయమ న్నారు. ప్రభుత్వం చేయాల్సిన పని రైతులు ముందుకు వచ్చి సొంత డబ్బులతో మెయిన్ కెనాల్ ద్వారా పిల్ల కాలువతో చెరువులు నింపుకొని పంటలు పండించుకోవాడానికి భగీరథ ప్రయత్నం చేయడం పట్ల ఆయన రైతులను అభినందిస్తూ పటేల్ కుంట. పెద్ద చెరువు. కుమ్మరి కుంట. కన్నె కుంటల మత్తడిల వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కెసిఆర్ ప్రభుత్వ హాయంలో నియోజకవర్గంలో మల్లన్న సాగర్ నిర్మించడంతో దుబ్బాక నియోజకవర్గం లో లక్ష 30 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా మల్లన్న సాగర్. కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వారా మెయిన్ కెనాల్ నిర్మించి రైతులకు సాగునీరు అందించిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు. రైతుల సంక్షేమం కోసం కెసిఆర్ పెద్ద కాలువలు నిర్మించారని. మండే ఎండలో చెరువులు అలుగు పారాయని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం మెయిన్ కెనాల్ నుంచి చిన్న కాలువలు తీయడంలో ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో స్వయంగా రైతులే జెసిబి ల ద్వారా చేసుకుంటున్నట్లు. ఇదే విషయాన్ని అసెంబ్లీలో కూడా ప్రస్తావించినట్లు ఆయన గుర్తు చేశారు. రామయంపేట్ కెనాల్. శంకరంపేట కెనాల్. దుబ్బాక కెనాల్. సంగారెడ్డి కెనాల్ నుండి నీళ్లు వదిలితే యాసంగి వరి పంటలు పండేవని. పిల్ల కాలువలు మరమ్మత్తు లేక చాలా ప్రాంతాల్లో వేసిన పంటలు ఎండిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మల్లన్న సాగర్. కొండపోచమ్మ ప్రాజెక్టుల ద్వారా మెయిన్ కెనాల్ నుంచి అన్ని గ్రామాలకు పిల్ల కాలువలు నిర్మించి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందన్నారు. నీళ్లు నిధులు నియామకాలపై తెలంగాణ కొట్లాడి తెచ్చుకున్నామని ఆ దిశగా ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు. కాగా దొమ్మాట. గాజులపల్లి గ్రామాల్లోని చెరువుల్లోకి నీళ్లు రావడానికి ఎంతో కృషి చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని ఆయా గ్రామాల రైతులు శాలువాతో సన్మానించారు. రైతులు కష్టపడి చెరువుల్లోకి సొంత డబ్బులతో నీరు తెచ్చుకోవడాని అభినందిస్తూ దొమ్మాట తాజా మాజీ సర్పంచ్ పూజిత వెంకటరెడ్డి. గాజులపల్లి తాజా మాజీ సర్పంచ్ అప్ప వారు శ్రీనివాస్ లను ఎమ్మెల్యే వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు. నాయకులు. తదితరులు పాల్గొన్నారు.



## నిజామాబాద్ నుండి భద్రాచలం కళ్యానానికి కదిలిన గోటి తలంబ్రాలు

**-30కిలోల గోటి తలంబ్రాలు అందించిన నిజామాబాద్ భక్తులు**
**-రామకోటి రామరాజుకు గోటి తలంబ్రాలు అందజేత**
**-రామకోటి రామరాజు ప్రోత్సాహంతోనే 2సారి పాల్గొన్నాము.**



రాయపోల్ ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి

గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు భద్రాచల సీతారాముల కల్యానానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 250కిలోల గోటి తలంబ్రాలకు శ్రీకారం చుట్టింది. ఆ సంస్థ పిలుపు మేరకు గ్రామ, గ్రామాన వేలాది భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రాజురాజుకు అందజేస్తున్నారు. అందులో భాగంగా గురువారం నాడు నిజామాబాద్ లోని కోటగల్లిలో గల మార్కండేయ స్వామి దేవాలయంలో గోటితో గత కొన్ని రోజుల నుండి వడ్లను ఓలిచి 30కిలోలకు పైగా తలంబ్రాలుగా తయారుచేశారు. భద్రాచలం వెళు తున్న రామకోటి రామరాజుకు కళాశాలతో వాటిని అందజేశారు. వారు మాట్లాడుతూ మా గ్రామం నుండి భద్రాచల కళ్యానానికి వెళ్లడం మేము చేసుకున్న ఎన్నో జన్మల పుణ్యఫలమో అన్నారు. ఈ అవకాశం మాకు కల్పించిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు కృత్ఞతలు తెలిపారు. మా చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు కూడా ఇందులో బాగా స్వాములం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవాలయ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి పేదలు కడుపు నిండా తినాలనేదే ప్రభుత్వ లక్ష్యం



రాయపోల్ ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి

పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి. మండల పరిధిలో కోనాపూర్ గ్రామంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్లను,ఇండ్ల స్థలాలను అందజేస్తామన్నారు. ఆహార భద్రత కార్డులోని ప్రతి ఒక్క కుటుంబ సభ్యులకి ఆరు కిలోల చొప్పున, అంత్యోదయ కార్డు ఒక్కంటికి 35 కిలోలు చొప్పున, అన్నపూర్ణ కార్డు ఒక్కంటికి 10 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో డీలర్ రాజిరెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్,గ్రామ అధ్యక్షుడు పంచమి కుమార్,మాజీ వార్డు సభ్యులు తిప్పగౌని బాబుగౌడ్,యూత్ కాంగ్రెస్ కార్యదర్శులు రామస్వామి,రాంబాబు,మిద్దె బాబు, శ్రీకాంత్, దుర్గ ప్రసాద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి భవిష్యత్తు కోసం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి..




**చిన్నకోడూరు, ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధి అనంతసాగర్, చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి కోఆర్డినేటర్ సాకీ ఆనందు.మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని కాపాడుకోవాలని అన్నారు.ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రకారం బడుగు బలహీన వర్గాలతో పాటు దళిత గిరిజనులకు రిజర్వేషన్లతో పాటు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో సమాన వాడ కల్పించాలని అంబేద్కర్ రాజ్యాంగాల్లో పొందుపరిచారని తెలిపారు.అహింస పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని.మండపడ్డారు.పార్లమెంట్ సాక్షిగా హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే నిదర్శనమనిఅన్నారు.మహనీయుల ఆశయాలను కాపాడడంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సావిదాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో. బృహతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మండల కోఆర్డినేటర్ షాపోద్దీన్ ,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు సింగిరాల రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనంతసాగర్ మెట్ల. అజయ్, ఉపాధ్యక్షులు సంపత్,చేర్లంకిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశం ఉపాధ్యక్షులు సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ లక్ష్మి, యుఎన్ఎస్ఐ గ్రామ శాఖ అధ్యక్షులు మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమిరెడ్డి ,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాక నియోజకవర్గందమసున్న మారాజు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు.....
-పెద్దవాళ్ళు పేదవాళ్ళు అనే తేడా లేకుండా అందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ
రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట
-దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజా పంపిణీలో గొప్ప పథకానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ -నగిరి ప్రీతం మరియు మన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

**తొగుట ఏప్రిల్03 (ప్రజా జ్యోతి):**

మండలం తుక్కాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగిరి ప్రీతం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆకలిని గుర్తించి ప్రతీ ఒక్కరి కడుపు నింపాలనే ఆలోచనతో మన ప్రజా ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరతదేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని చారిత్రాత్మక పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ఆనాడు 2రూపాయలకు కిలో బియ్యం ప్రవేశ పెట్టిన ఎన్టీ రామారావు ఎలా గుర్తుండిపోయారో ఇప్పుడు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న



బియ్యం అందించడానికి 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని వివరించారు. ఇంత పెద్ద మొత్తం లో ఖర్చు చేసి, రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలనే ఉద్దేశ్యంతో అందిస్తున్న సన్న బియ్యం ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**చేర్యాల ప్రజాజ్యోతి :**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తెలంగాణ తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య సేవలు మారువలేనివని కురుమ సంఘం నాయకులు అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య 98వ జయంతిని పురస్కరించుకుని అంగడి బజారులో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య ముందుండి నడిచారని, నిజాం రజాకార్ల ఆగడాలు, అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడి రజాకార్ల తుపాకీ తూటాలకు నేలకొరిగిన గొప్ప వీరుడు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని వారి సేవలను కొనియాడారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని, ట్యాంక్ బండుపై వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సుందరీకరణ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు అందె బీరయ్య, అందె నాని బాబు, మీస సత్యనారాయణ, అందె అశోక్, ఒగ్గు రాజు, మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం, కామల్ల అనిల్ కుమార్, జంగిలి యాదగిరి, కోరే శ్రీశైలం, గౌండ్ల శ్రీనివాస్, ముద్దల్ల యాదయ్య, గజ్జల సురేందర్, ముస్త్యల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు



**చేర్యాల ప్రజాజ్యోతి :**

మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ నాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని అన్నారు. దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి, కొమరవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ చెట్కూరి తిరుపతి, గొల్ల కురుమ సంఘం సభ్యులు మీసా ఐలయ్య, మీసా మల్లయ్య, చెట్కూరి శ్రీశైలం, వేల్పుల రాజు, ఆలేటి రవి, చెట్కూరి రవీందర్, చెట్కూరి యుగేందర్, ఆలేటి ఆంజనేయులు, ఆలేటి కుమార, ఆలేటి విప్లవ్ఆదిత్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామునిపట్ల గ్రామంలో బొల్లం మల్లయ్య జ్ఞాపకార్థం ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభం



**చిన్నకోడూర్, ఏప్రిల్3(ప్రజాజ్యోతి):**
మండల పరిధి రామునిపట్ల గ్రామంలోని బొల్లం మల్లయ్య జ్ఞాపకార్థం ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కవిత మాట్లాడుతూ అన్ని దానంలో కన్నా అన్ని దానంలకన్నా నీళ్ల దానం చాలా విలువైనది. వచ్చే పోయే వాహనదారులకు ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కావున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లం చంద్రం, శెట్టిపల్లి బాలచందర్, పంతం శ్రీనివాస్, భానుచందర్ చక్రపాణి, శ్రీనివాస్, జన వికాస కోఆర్డినేటర్లు అన్నవేరి, ,సుజాత ,లక్ష్మి, సునీత, సీ.ఏ .సునీత, యాదయ్య, రమేష్ ,కుటుంబ సభ్యులు పంతం సంతోష్, శ్రీలత, మంజుల ,సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చేసిన కలెక్టర్



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :**
రేషన్ కార్డు కలిగిన అందరికీ సన్న బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి రేషన్ డీలర్ లను ఆదేశించారు. కొండపాక మండలం బందారం గ్రామంలో గురువారం చౌక ధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ద్వారా జిల్లాలో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. పంపిణీ వ్యవస్థలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు చూసుకోవాలని తప్పనిసరిగా ఈ– పాస్ మెషిన్ లలో అప్లోడ్ చేశాకే బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. రేషన్ కార్డు దారులు ప్రతి ఒక్కరు సరుకులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్ కు తెలిపారు. అలాగే రిజిస్టర్లు తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న రేషన్ కార్డు దారులు ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందజేస్తున్న 6 కిలోల సన్న బియ్యం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ, మండల తాసిల్దార్ దిలీప్ కుమార్, గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తొగుటలో భగ్గుమన్న రైతన్నలు





**-పొద్దు తిరుడుగు పంటను కొనుగోలు చేయాలంటూ మార్కెట్ ముందు ఆందోళన**
**-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి పై**
**-సొసైటీ చైర్మన్ హరికృష్ణ రెడ్డి మండిపాటు**

**తొగుట ఏప్రిల్03 (ప్రజా జ్యోతి):**
అరుగాలం కష్టించి పండించిన పంట ను కొనుగోలు చేయడం లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటని సొసైటీ చైర్మన్ కే హరికృష్ణా రెడ్డి మండిపడ్డారు...మండల కేంద్రమైన తొగుట వ్యవసాయ మార్కెట్ లో పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోళ్లు గత 15 రోజులుగా నిలిచిపోవడంతో రైతులతో కలిసి పొద్దు తిరుగుడు ధాన్యం ను పరిశీలించారు. 15 రోజులుగా ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడం తో. రైతులు అగ్రహానికి లోనియ్యారు..పొద్దు తిరుగుడు ధాన్యంతో మార్కెట్ ముందు రాస్తారోకో నిర్వహించారు... ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కే హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కోడ్ లో గత నెల 3న తొగుట లో పొద్దుతిరుగుడు కేంద్రం ను ప్రారంభించారని, కేవలం 3300క్వింటల్లు మాత్రమే కొనుగోలు చేసి గత నెల 21 వరకే నిలిపి వేయడం జరిగిందన్నారు.. కెసిఆర్ గారి హయాంలో చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరిగిందని గుర్తు చేశారు... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం తో రైతులు పడరాని పాట్లు పడుతున్నారని, కొద్ది రోజుల్లో వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమైతే.. ధాన్యం పోయడానికి కూడా స్థలం లేదన్నారు.. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోళ్లు ప్రారంభించి చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని కోరారు. లేని పక్షం లో రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.. మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ మార్పు రావాలి అంటే కాంగ్రెస్ రావాలన్నారని, వారు కోరుకున్న మార్పు వొచ్చిందన్నారు. తెలంగాణ లో ఎక్కడ చూసినా ఎరువులు, విత్తనాలు, కొనుగోళ్ల కోసం, సాగునీరు, తాగునీరు కోసం, కరెంటు కోసం, ధాన్యం కొనుగోళ్ల కోసం ఆందోళన లు చేస్తున్నారన్నారు. తెలంగాణ లో కెసిఆర్ కు పూర్వ పాలన నేడు కనిపిస్తుందన్నారు.. కెసిఆర్ హయాంలో వేసిన పంట ఎండిపోయిన దాఖలాలు కనిపించలేవని, నేడు అంతటా పంటలు ఎండిపోతున్నాయని, కరువు కటకాలు వొస్తున్నాయన్నారు.. ఎండింది పోగా పండిన కాస్త పంటను కూడా కొనుగోలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యం కు నిదర్శనమన్నారు..రేవంత్ సర్కార్ రైతులకు ఒరుగబెట్టిందేమి లేదని, రుణమాఫీ లో ఫెయిల్ అయ్యారని, రైతు భరోసా అందడం లేదని, రైతులు అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కు వ్యతిరేకం గా నినాదాలు చేశారు...రైతులు ఆందోళన చేస్తుంటే ఎస్ ఐ రవికాంత్ రావు జోక్యం చేసుకొని, మీ సమస్య ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.. పొద్దు తిరుగుడు ధాన్యం ను వెంటనే కొనుగోళ్లు చేయాలని తహసీల్దార్ కార్యాలయం లో వినతిపత్రం సమర్పించారు.. ఆందోళన లో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, బి ఆర్ ఎస్ నాయకులు చిలువేరి మల్లారెడ్డి, బక్క కనకయ్య, మంగ నర్సింలు, మంగ యాదగిరి, సంధారం నరేందర్ గౌడ్, జహంగీర్ తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్.**

**రాయపోల్ ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి**
దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఉగాది పండగ సందర్భంగా రేషన్ కార్డు లబ్దిదారులందరికి సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగిందని రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం ఆరేపల్లి, లింగారెడ్డి పల్లి, ముంగిస్ పల్లి, కొత్తపల్లి, రాంసాగర్ గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు అందిస్తామని హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా సన్నం బియ్యం పంపించడం జరుగుతుందన్నారు.రేషన్ కార్డు లబ్దిదారులందరికీ రేషన్ కార్డు షాపులలో మరిన్ని నిత్యవసర సరుకులు కాంగ్రెసు ప్రభుత్వం అందిస్తుందన్నారు. పేద కుటుంబాలకు పోషకాహార భద్రత అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వంలోని దొడ్డు బియ్యం పంపిణీలో చాలా అవకతవలు జరిగాయని, కావున దళారుల పాలుకాకుండా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రజలకు మెరుగైన ఆహార పదార్థాలను అందించేందుకు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుదన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, గొల్లపల్లి మహేష్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, గ్రామ అధ్యక్షులు బాకీ మల్లేశం, సాయిబాబు, డీలర్ నర్సింలు, కిరణ్, బాలన్ రావు, హంస, శ్రీనివాస్, కొమురయ్య, జానకిరావు, జానీ తదితరులు పాల్గొన్నారు.



# కుల వివక్షత పై రాజీలేని పోరాటం చేస్తాం





-పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళ్తాం

-ప్రవీణ్ పగడాల మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

-హెచ్ సి యూ భూముల వేలంను ప్రభుత్వం నిలిపి వేయాలి

-కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు

తాండూర్ ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి :-

కుల వివక్షత నిర్మూలన కోసం రాజి లేని పోరాటం చేస్తామని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు హెచ్చరించారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని మంతడి పాండయ్య ఫంక్షన్ హాల్ నందు జరిగిన కేవీపీఎస్ వికారాబాద్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు రాయల నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశానికి కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన టి స్కైలాబ్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం అయన మాట్లాడుతూ నేటికి కూడ దళితులను కుల వివక్షతతో అగ్రవర్ణాల వాళ్ళు చూస్తున్నారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల ప్రవేశం లేని గ్రామాలు అనేకము న్నయన్నారు. అంతేగాకుండ ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలలో సైతం దళితులను దూరం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా పండుగ రోజున జమ్మి ఆకు తెంపారని కొందరు అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటనలు సైతం ఉన్నాయన్నారు. అదేవిదంగా హొటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీదకూర్చొనియ్యక పోవడం వంటి వివక్ష నేటికీ కొనసాగుతూనే ఉందన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల సురేష్, కేవీపీఎస్ ప్రతినిధులు లాలయ్య, శివకుమార్, శేఖర్,రమేష్, వేణుగోపాల్, ఉలెందర్, యాదగిరి, చంద్రయ్య, రమేష్, నర్సమ్మ, బందెప్ప, నర్సప్ప, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# " వృద్ధుడి దారుణ హత్య"





-వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పెట్ మండలంలోని ఎన్కతల గ్రామంలో గుర్తు

మోమిన్ పెట్ ఏప్రిల్ 3 [ప్రజాజ్యోతి)

తెలియని వ్యక్తులు వృద్ధుడిని దారుణంగా హత్య చేసినారు. మోమిన్ పేట ఎస్సై అరవింద్ మరియు మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకటేష్ గారు తెలిపిన వివరంగా. ఎన్కతల గ్రామానికి చెందిన తలారి కిష్టయ్య s/o సంగయ్య వయస్సు 72 సంవత్సరంలు రెండు కాళ్లు కోల్పోయి ఒక్కడే గ్రామంలో ఉంటున్నాడు. అతని యొక్క కొడుకు అగు తలారి బసవరాజ్ హైదరాబాద్ లో ఉంటున్నాడు. అయితే ఎన్కతలలో తలారి కిష్టయ్య ఒక్కడే ఉంటున్నందున అతని బాగోగులు ఎన్కతల గ్రామానికి చెందిన జంగిలి మల్లేశం చూసుకుంటున్నాడు. తేదీ 02.04.2025 నాడు రాత్రి గంటలకు తలారి కిష్టయ్యకు అన్నం మల్లేశం ఇచ్చి వెళ్లిపోయినాడు. అయితే తేదీ 03.04.2025 నాడు ఉదయం 7 గంటలకు తలారి కిష్టయ్యను అటుగా వెళుతున్న పాయగళ్ళ అంతయ్య పిలిచినా కిష్టయ్య పలకలేదు. ఇట్టి విషయము వెంటనే జంగిలి మల్లేశంకు తెలిపినాడు. జంగిలి మల్లేశం, పాయగళ్ళ అంతయ్య ఇద్దరూ వెళ్లి కిష్టయ్యను చూడగా.... కిష్టయ్య ఇంటిలో రక్తములో చనిపోయి ఉన్నాడు. కిష్టయ్యకు తల వెనుక భాగంలో బలమైన రక్త గాయాలు వలన చనిపోయినాడు. వెంటనే ఇట్టి విషయము కిష్టయ్య యొక్క కొడుకు అగు బసవరాజ్ కు మల్లేశం తెలియపరిచినాడు. బసవరాజ్ ఎన్కతల గ్రామానికి వచ్చి తన తండ్రి శవాన్ని చూసినాడు. గుర్తు తెలియని వ్యక్తులు తన తండ్రిని ఏదో కారణంతో తలపైన పొడిచి హత్య చేసినారని దరఖాస్తు ఇచ్చినాను. మృతుని యొక్క కుమారుడు ఆగు బసవరాజ్ యొక్క దరఖాస్తు మేరకు మోమిన్ పెట్ ఎస్సై అరవింద్ గారు కేసు నమోదు చేసి పరిశోధన చేపట్టినాడు. ఆ తర్వాత మోమిన్ పేట ఎస్సై అరవింద్ గారు పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు మూలంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకట్ గారు సంఘటన స్థలాన్ని సందర్శించినారు. నేర స్థలమును సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకట్ గారు నిశితంగా పరిశీలించి మృతుని శవాన్ని మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా నిర్వహించి, PME చేయించినారు. ఇట్టి కేసులు నిందితుల వివరాలు తెలియాల్సి ఉన్నది.

## అగ్నివీర్ కు ఎంపికైన యువకులను సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కే,వేణుగోపాల్ రెడ్డి.



ధారూర్ ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)

వికారాబాద్ లోని తన నివాసంలో ధారూర్ మండల పరిధిలోని తరిగోపుల గ్రామానికి చెందిన కొత్త కురువ మొగులేష్ కుమారులు శివ,విష్ణు ఇద్దరు అగ్నివీర్ కు ఎంపికైన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోస్న%శీ% వేణుగోపాల్ రెడ్డి,సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ చిట్టి శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు కుమ్మరి శ్యామలయ్య,గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో భారీ వర్షం

పూదూరు మండలం ప్రజా జ్యోతి న్యూస్:

వికారాబాద్ జిల్లాలోని భారీ వర్షం కురవడంతో ప్రజలు అనేక రాకపోకల యందు ఇబ్బందికి గురికవడం జరిగింది. ముందుగానే అధిక వర్షం కురిసే అవకాశం ఉంది కాబట్టి ఎవరు దూర ప్రయాణాలు చేయవద్దని అధికారులు సూచించారు. సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు భారీ వర్షం కురవడంతో ప్రజలు ఎండాకాలంలో ఇలాంటి వర్షం మేము ఎప్పుడూ చూడలేదని అంటున్నారు. కోదూరు మండల కేంద్రంలోని కొన్ని గ్రామాలలో రాకపోకలు కూడా బందుకోవడం జరిగింది. అలాగే ఐదు గంటల సమయం నుండి రాత్రి వరకు కరెంటు లేక ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి కావడం జరిగింది. అధికారులు ఇవి వర్షం పడ్డప్పుడల్లా ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నంతో పలుమార్లు విద్యుత్ శాఖ ఏఈ గారికి విన్నపించిన కూడా పట్టించుకోవడంలేదని %ఝు%పోతున్నారు. ఏది ఏమైనా పోడూరు మండలంలో టమాట పచ్చిమిర్చి క్యారెట్ బీట్రూట్ వంటి కూరగాయలు ఎంతగానో నష్టం వాటిని నట్టు రైతులు వాపోతున్నారు.

## పిడుగుపాటుతో గొర్రెలు మేకలు మృతి

కొడంగల్ ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి న్యూస్ :



కొడంగల్ మండల వ్యాప్తంగా ఉరుములు మెరుపులతో ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. గాలి వర్షం పడడంతో భానుడి ప్రతాపం నుంచి ఉపశమనం లభించిందని ప్రజలు సంతోషించారు. కోడంగల్ మండలము కాజా అహ్మద్పల్లి గ్రామంలో తన దగ్గర ఉన్న 30 గొర్రెలు మేకలను పెంచుకుంటున్న గొర్రెలు మేకలను మేపడానికి తీసుకువెళ్లిన పకీరప్ప ఉరుములు మెరుపులతో వర్షం పడుతుండడంతో తన జీవాలను చెట్టు కిందికి తీసుకెళ్లారు అంతలోనే భారీ శబ్దంతో పిడుగు పడడంతో 30 గొర్రెలు, మేకలు మరణించాయిని దాదాపు మూడు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని తమను ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఆదుకోవాలని రోధిస్తూ వేడుకున్నారు.

## యాలాల్ పిడుగుపాటుతో గొర్రెలు, రెండు మృతి





యాలాల్ మండలం ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి

ఎనకపల్లి గ్రామానికి చెందిన కురువ మల్లప్ప అనే వ్యక్తి చెందిన రెండు గొర్రెలు పిడుగు పాటుతో గొర్రెలు, మృతి చెందాయి. రోజు మాదిరిగా జీవాలను మేతకు వెళ్లారు. అకాల వర్షం నేపథ్యంలో దాదాపు రెండు గొర్రెలు చెట్టు కింద ఉన్న సమయంలో పిడుగు పడింది. దీంతో 2 జీవాలు మృతిచెందగా దాదాపు నష్టం జరిగిందని నష్టం బాధిత రైతు వాపోయాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఆయన కురువ మల్లప్ప కోరుతున్నారు.

## సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన రెండవ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్




కొడంగల్ ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి న్యూస్:

కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు లోని రేషన్ దుకాణం-4లో మున్సిపల్ రెండో వార్డు తాజా, మాజీ కౌన్సిలర్ మధు సూదన్ యాదవ్ సన్న బియ్యం పంపిణీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన రేషన్ లబ్ధిదారులందరికి ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మేము ఎలా బియ్యం తీసుకోవాలి డీలరు షాపు తెరవడం లేదు

**-తన నోటికొచ్చినట్లు ప్రజలను తిడుతున్న మాజీ ఎంపీటీసీ వెంకటేశం**

**-కేవలం ఒకటి లేదా రెండు రేషన్ దుకాణం ఉంటుంది నీ ఇష్టం వస్తే తీసుకోండి లేదంటే ఊరుకోండి**

కుల్కచర్ల మండలం ప్రజా జ్యోతి న్యూస్:

కుల్కచర్ల మండల కేంద్రంలోని ముజాహిద్పూర్ గ్రామం లో గత నాలుగు నెలల నుండి రేషన్ సరుకుల దుకాణం16 నంబర్ గల షాపు రెండు రోజులు మాత్రమే తెరిచి ఉంటుంది. మిగతా రేషన్ బియ్యం తీసుకొని ప్రజలు నాకు బియ్యం రాలేదు అని అడిగితే రేషన్ షాప్ యొక్క ఓనర్ విజయలక్ష్మి భర్త మాజీ ఎంపీటీసీ వెంకటేశం ప్రజలను తన బూతు మాటలతో మాట్లాడి అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయంపై ఎమ్మార్వో గారికి కంప్లైంట్ ఇచ్చిన కూడా పట్టించుకోవడం లేదు. ప్రజలు గవర్నమెంట్ ఇస్తున్న సన్నబియ్యం ఎందుకు దొడ్డు బియ్యమే తినడానికి గతి లేకపోతే సన్నబియ్యం ఎందుకని ముహిత్ పూర్ గ్రామంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ముజాహిద్పూర్ గ్రామంలో రెండు రేషన్ షాపులు కలవు. ఎందుకు గాను ముజాహిద్పూర్ గ్రామానికి చుట్టుపక్కల 8 తండావాసులు ఇదే గ్రామానికి వచ్చి రేషన్ సరుకులు తీసుకొని వెళ్లడం జరుగుతుంది. గ్రామంలో ఉన్న 16 నెంబర్ గల షాప్ నెంబర్ లో ఒక గంట రెండు గంటలు మాత్రమే సరుకులు ఇచ్చి షాపు మూసి వేసి బియ్యము అయిపోయాయి వేరే షాప్ కి వెళ్లి తీసుకోండి అంటున్నాడు. దయచేసి గ్రామానికి సంబంధించి రెండు ప్రత్యేకమైన రేషన్ దుకాణాలు మరియు తండాలకు సంబంధించి గ్రామపంచాయతీ తండాలకు ప్రత్యేకించి సంబంధించిన డీలర్లను అదనంగా నియమించవలసిందిగా గ్రామ ప్రజలు తండావాసులు కోరుకుంటున్నారు .

# పేదలకు ఇక నుంచి సన్నబియ్యమే

**-మాట తప్పని ప్రభుత్వం మాది**

**-ప్రతి పేదవాడి ఆకలి తీర్చడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం**

**-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

తాండూరు ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి :-



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గురువారం రోజు తాండూర్ మండలం చెన్గేష్ పూర్, గౌతాపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డు దారులు అందరికీ కూడా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులు పండించిన సన్న వడ్లకు రూ 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం ఇవ్వడంతో పాటు రైతుల పండించిన పంటను పేదలే తినే అవకాశాన్ని కల్పించిందని చెప్పారు. ప్రతి పేద కుటుంబంలో కూడ సంతోశాన్ని నింపిన రోజు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాలరెడ్డి డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, స్థానిక నాయకులు రాజు గౌడ్, శ్రీశైలం గౌడ్, వెంకటేష్, గుర్రంపల్లి రాందాస్, హర్షవర్ధన్ రెడ్డి, పండరి, మల్లప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గౌడి రాములు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన అనంతయ్య కు సన్మానం

పరిగి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి)

పరిగి పంచాయతీరాజ్ శాఖ లో ఆఫీస్ సబ్ ఆర్డినేట్ గా సుదీర్ఘ సర్వీసును విజయవంతంగా పూర్తి చేసుకున్న నిరాడంబరుడు, నిస్వార్ధపరుడు, విశేష సేవలు అందించిన పరిగి పట్టణానికి చెందిన బి అనంతయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా వారి సన్మాన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు, బిఆర్ఎస్ పరిగి మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాజేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ పాల్గొని వారిని సన్మానించి వారి సేవలను కొనియాడారు. విధుల పట్ల వారి నిబద్ధత, ప్రతి ఒక్కరితో కలుపుగోలు తనంతో విధులను నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కార్యాలయ సిబ్బంది తోపాటు మీదిగడ్డ శ్రీనివాస్, విజయ్, ప్రవీణ్ , వారి కుటుంబ సభ్యులు భార్య బి లక్ష్మీ, కుమారుడు శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# కోల్‌కతా భారీ గెలుపు



ప్రజా జ్యోతి న్యూస్:

ఐపిఎల్ సీజన్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుసగా మూడో ఓటమిని చవిచూసింది. గురువారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ 80 పరుగుల తేడాతో హైదరాబాద్‌ను చిత్తు చేసింది. కోల్‌కతాకు ఇది రెండో విజయం కాగా, సన్‌రైజర్స్ హ్యాట్రిక్ పరాజయాన్ని దక్కించుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కతా 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. ఓపెనర్లు డికాక్ (1), సునీల్ నరైన్ (7) సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ చేరారు. అయితే తర్వాత వచ్చిన కెప్టెన్ అజింక్య రహానె, అంగ్‌కృష్ రఘువంశీ ఇన్నింగ్స్‌ను కుదుట పరిచారు. దూకుడుగా ఆడిన రహానె 4 సిక్సర్లు, ఒక ఫోర్‌తో 38 పరుగులు చేసి ఔటయ్యాడు.రఘువంశీ 32 బంతుల్లోనే 2 సిక్స్‌లు, ఐదు బౌండరీలతో 50 పరుగులు సాధించాడు. ఇక విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన వెంకటేష్ అయ్యర్ 29 బంతుల్లోనే 3 సిక్సర్లు, ఏడు ఫోర్లతో 60 పరుగులు చేశాడు. ధాటిగా ఆడిన రింకు సింగ్ 17 బంతుల్లో 32 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయం మూటగట్టుకుంది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (4), అభిషేక్ శర్మ (2) మరోసారి నిరాశ పరిచారు. ఇషాన్ కిషన్ (2) మళ్లీ విఫలమయ్యాడు. మెండిస్ (27), హెన్రిచ్ క్లాసెన్ (33), నితీశ్‌కుమార్ రెడ్డి (19) పరుగులు చేశారు. కోల్‌కతా బౌలర్లలో వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి మూడేసి వికెట్లు పడగట్టారు.